17వ
నిత్య దినపత్రిక
సూర్య
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
గురువారం,15 ఫిబ్రవరి 2024

ఆపదల్లో ఉన్నవారిని జనసేన ఆదుకుంటుంది

- గాయాలపాలైన కార్యకర్తను పరామర్శించిన సువర్ణరాజు

గోపాలపురం, మేజర్ న్యూస్ : ఆపదల్లో ఉన్న కార్యకర్తలకు జనసేన ఎప్పుడూ అండగా ఉంటుందని జనసేన గోపాలపురం నియోజకవర్గం ఇన్‌ఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు అన్నారు. గోపాలపురం మండలంలోని గుడ్డిగూడెం గ్రామానికి చెందిన బొడపాటి రాజుకు ఇటీవల ప్రమాదంలో గాయాలపాలయ్యాడు. దీంతో బుధవారం సువర్ణరాజు ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన చేతులు మీదుగా ఆ కుటుంబానికి జనసేన పార్టీ తరపున ఆయనకి రూ.5000 విలువచేసే కిరాణా సరుకులు, బియ్యం, నూనెతో పాటు మరో రూ.5000 నగదును అందజేశారు. ఇన్‌ఛార్జి సువర్ణరాజు మాట్లాడుతూ కష్టాల్లో వున్నవారిని ఆదుకోవడం జనసేన పార్టీ యొక్క ప్రధాన సిద్ధాంతం అని జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూడా రాష్ట్రంలో పార్టీ కార్యక్రమాలతో పాటు ఆపదలో ఉన్నవారికి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ముఖ్యంగా కౌలు రైతులు విషయంలోనూ ప్రకృతి వైపరీత్యాలు సంభావించిన సమయంలో ఎంతో మందిని ఆదుకున్నారని తెలిపారు. అలాగే ప్రతి ఒక్క జనసైనికుడు జనసేన పార్టీ సిద్ధంతాలను మరియు లక్ష్యాలను ఈ విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు నరేంద్ర, మండల ఉపాధ్యక్షులు పోసిన గణపతి, హుకుంపేట గ్రామ అధ్యక్షులు గెర ఫణీంద్ర, చిట్యాల పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ బాబు, వీర కృష్ణ, పార్టీ నాయకులు రాజేష్, సీతారాం, మణికంత, సర్వరాయుడు, శ్రీను, పోసేశ్వరరావు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ హౌసింగ్ స్కీమ్ పెద్ద స్కామ్

- ప్రజల ఆశలతో ఆటలొద్దు
- కోర్టు తీర్పు ఇచ్చినా అర్హులకు స్థలాలు ఎందుకు ఇవ్వడం లేదు
- నిరుద్యోగుల నుంచి దోపిడీ
- నేడు పేద ప్రజల తరపున కార్పొరేషన్ వద్ద ఆందోళన
- మీడియా సమావేశంలో ఆదిరెడ్డి శ్రీనివాస్

రాజమహేంద్రవరం,మేజర్న్యూస్ : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల ఆశలతో ఆటలాడుతోందని, ఇళ్లూ... ఇళ్ల స్థలాలు ఇస్తామని నమ్మించి ఎప్పటికప్పుడు మోసంచేస్తోందనితెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ ధ్వజమెత్తారు. ది. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన టీడీపీ - జనసేన పార్టీల నాయకులతో కలిసి మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ హౌసింగ్ స్కీమ్ ఒక పెద్ద స్కామ్ అన్నారు. వెలుగుబంద గ్రామంలో 13069 ప్లాట్స్ వేశారని దానిలో 3 వేల మంది ఫౌండేషన్ వేయగా, రూఫ్ లెవెల్‌కు వెళ్లిన వారు 1200 మంది మాత్రమేనన్నారు. 4 వేల మంది నిర్మాణాలు ప్రారంభించగా 80 మంది మాత్రమే అతి కష్టం మీద నిర్మాణాలు పూర్తి చేసుకున్నారని వివరించారు. వారికి లక్షా 80 వేలు ఇస్తే ఈ దశకు వచ్చాయన్నారు. అయినా నగరానికి సుమారు 20 కిలో మీటర్ల దూరంలో నివాసయోగ్యం కాని ప్రాంతంలో స్థలాలు ఇస్తే పేద ప్రజలు ఇళ్లు ఎలా నిర్మించుకుంటారని ప్రశ్నించారు. ఆ ప్రాంతంలోకి నిర్మాణ సామాగ్రి తరలించేందుకు కానీ, నీటి సదుపాయం కానీ లేదని అందువల్లే నిర్మాణాలు చేపట్టేందుకు అనుకూలంగా లేదని సంబంధిత శాఖ అధికారులు కూడా నివేదిక ఇచ్చినట్టు ఆయన తెలిపారు. అలాగే ప్రభుత్వం లక్షా 80 వేల రూపాయలు ఇస్తే మిగిలిన మొత్తం లబ్ధిదారులు పెట్టుకోవాల్సి వస్తోందని, మిగిలిన మొత్తం లబ్ధిదారులు పెట్టుకోలేని పరిస్థితిలో ఉన్నందున ఆ పథకం ఫెయిల్ అయ్యిందన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అంగీకార పత్రం నాలుక గీచుకోవడానికి కూడా పనికి రావడం లేదని దుయ్యబట్టారు. ఇక బూరుగుపూడి నియోజకవర్గంలోని ఆవ భూమిని ఎంపీ మార్గాని భరత్ రామ్ తక్కువ రేటు ఉన్న భూములను ఎక్కువ రేటుకి కొనుగోలు చేయించి వ్యాపారం చేసుకున్నారని ఆరోపించారు. ఆ విషయాన్ని అక్కడి ప్రజలే చెబుతున్నారన్నారు.

ఆ భూముల విషయంలో ఎంపీ భరత్ రామ్ పెద్ద అవినీతి చేశాడని, ఆ విషయం అందరికీ తెలిసిందేనన్నారు. ఆ స్థలం నివాసానికి పని రాదని కొంతమంది గతంలో కోర్టును ఆశ్రయించారని గుర్తు చేశారు. అయితే వైఎస్సార్‌సీపీ వారు అధికారంలో ఉన్నారు కాబట్టి కోర్టును మధ్య పెట్టి తీర్పును వారికి అనుకూలంగా తెచ్చుకున్నారని తెలిపారు. అయితే తీర్పు వారికి అనుకూలంగా వచ్చినా అర్హులకు పట్టాలు ఇచ్చి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసేందుకు ఎందుకు సంకోచిస్తున్నారని ప్రశ్నించారు. నివాస యోగ్యం కాని ఆ స్థలాన్ని ఇస్తే జనాలు కొట్టి ఛీ కొడతారన్న విషయం వారిక్కుడా తెలుసని, అందుకే అక్కడ పట్టాలు ఇచ్చేందుకు వెనుకడుగు వేస్తున్నారని అన్నారు. కోర్టు వైఎస్సార్‌సీపీ వారికి అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ రాజమండ్రికి చెందిన 20 వేల మందికి అక్కడ పట్టాలు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలనిసూటిగాప్రశ్నించారు వాటాలు తెగకపోవడమేనా కారణం అని నిలదీశారు. వైఎస్సార్‌సీపీవి అన్నీ మోసాలు... అబద్దాలేనని... ఇచ్చిన హామీ ఏదీ నెరవేర్చదని విమర్శించారు.

ఎన్నికలు సమీస్తున్నకొద్ది ఇటు ప్రజలు, అటు విద్యార్థులను మోసం చేసేందుకు కంకణం కట్టుకుందన్నారు. నిరుద్యోగులకు కంటి తుడుపు చర్యలుగా డీఎస్సీ ప్రకటించడమే అందుకు నిదర్శనమన్నారు. టెట్ అయిన తరువాత అందులో ఉత్తీర్ణులైతేనే డీస్సీకి అర్హులనీ తెలిసీ కూడా జగన్ ప్రభుత్వ కావాలని 15 రోజుల వ్యవధిలోనే రెండు పరీక్షలు నిర్వహించడం శోచనీయమన్నారు. ఒకవేళ టెట్ ఉత్తీర్ణులు కాకపోతే డీఎస్సీ పరీక్షకు చెల్లించిన ఫీజులు వెక్కి ఇస్తామని ప్రభుత్వం ఎక్కడ్కెనా ప్రకటించిందా అని ప్రశ్నించారు. అంటే దీనిని చూస్తుంటే నిరుద్యోగులను కూడా ఆర్థింగా దోచుకుని మోసం చేయడానికేనని ఆయన ఆరోపించారు. పట్టాలు ఇస్తామని ఎవరికైతే హామీ ఇచ్చారో ఆ పేదలందరికీ న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు నగర పాలక సంస్థ కార్యాలయం ఎదురుగా ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ - జనసేన మైత్రి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు ఆందోళన చేపడతామన్నారు. అనంతరం కమిషనర్‌ను కలిసి వినతి పత్రం అందచేస్తామన్నారు. మీడియా సమావేశంలో టీడీపీ - జనసేన పార్టీ నాయకులు బుడ్డిగ రాధా, మజ్జి రాంబాబు, వై శ్రీను ద్వారా పార్వతి సుందరి, యిన్నమూరి రాంబాబు, నల్లం శ్రీను, కురుమిల్లి విజయశేఖర్, మొటమాటి సత్యనారాయణ, సలాది ఆనంద్, అక్కిరెడ్డి ప్రసాద్, భాషా పాల్గొన్నారు.

ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూ కుటుంబం అంగరంగ వైభవంగా ద్వాదశ జ్యోతిర్లింగాల ప్రతిష్ట

- శ్రీ పీఠం పీఠాధిపతి స్వామి పరిపూర్ణానంద స్వామి చేతుల మీదుగా లింగాల ప్రతిష్ట
- హాజరైన ముద్రగడ పద్మనాభం, కాకినాడ జిల్లా ప్రముఖులు

జగ్గంపేట, మేజర్ న్యూస్ : జగ్గంపేట మండలం ఇర్రిపాక ఏలేరు నది తీరాన శ్రీ భ్రమరాంబ సమేత మల్లి కార్జున స్వామి దేవాల యం వద్ద భారతదేశంలో వివిధ ప్రాంతాల్లో ఉన్న 12 ద్వాదశ జ్యోతిర్లిం గాలను జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, తోట సర్వారా యుడు సునీత దంపతులచే యాగశాల లోప్రత్యేక పూజలు నిర్వహించి కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి స్వామి పరిపూర్ణానంద చేతుల మీదుగా ద్వాదశ జ్యోతిర్లింగా ప్రతిష్ట కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం, ప్రత్తిపాడు టిడిపి ఇన్చార్జ్ వరుపుల సత్యప్రభ, యనమల కృష్ణుడు, నిమ్మకాయల చినరాజప్ప రాజప్ప తనయుడు రంగనాథ్, కాకినాడ మాజీ మేయర్ సుంకర పావని, పేరాబత్తుల రాజశేఖర్, పెద్దాపురం మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, ప్రత్తిపాడు జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మయ్య బాబు తదితర ప్రముఖుల హాజరై జ్యోతిర్లింగాల దర్శనం చేసుకున్నారు. మహా కుంభాభిషేకానికి తయారవుతున్న కోటి పార్థివలింగాల మట్టి శివలింగాల తయారీని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి జ్యోతిర్లింగాలు దర్శనం చేసుకుని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ దేశంలో 12 ప్రాంతాల్లో ఉన్న గొప్ప విశిష్టత కలిగిన ద్వాదశ జ్యోతిర్లింగాలను ఏలేరు నది తీరాన ఉన్న శివాలయంలో ప్రతిష్టించడం ఒక గొప్ప అదృష్టంగా భావిస్తున్నానని ఆ శివుడి యొక్క భగవత్ సంకల్పంతోనే ఈ కార్యక్రమం చాలా గొప్పగా పూర్తయిందని ఈ లింగాలను వాయు ప్రతిష్ట చేయడం జరిగిందని ప్రతి ఒక్కరూ శివలింగాలు తాకి దర్శనం చేసుకోవచ్చ న్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా నుంచి చుట్టుపక్కల జిల్లాల నుంచి అధిక సంఖ్యలో అధిక సంఖ్యలో భక్తులు వచ్చి జ్యోతిర్లింగాలు దర్శనం చేసుకున్నారు.

వేగవంతంగా జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ

- మున్సిపల్ కమిషనర్ రామారావు

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట పట్టణంలో అత్యంత వేగవంతంగా జగనన్న ఇల్లు పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు సామర్లకోట మున్సిపల్ కమిషనర్ జె రామారావు తెలిపారు బుధవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లా డుతూ సామర్లకోట పట్టణంలో పేదలందరకు ఇల్లు ఇచ్చే కార్యక్రమంలో భాగంగా జగనన్న కాలనీలో 4916 ఇల్లు మంజూరు కాగా వాటిలో ఇప్పటివరకు 3022 రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు ఇంకా 1894 రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావాల్సి ఉందని తెలిపారు. పట్టణ పరిధిలోని సచివాలయం లకు సంబంధించిన సెక్రెటరీ ఆధ్వర్యంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ చురుగ్గా సాగుతున్నట్లు తెలిపారు ఇప్పటికే రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయాలని ఆయా సచివాలయం లకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలందరికీ ఇల్లు రిజిస్ట్రేషన్ చేసి అప్పగించాలని ఉద్దేశంతో గత పది రోజులుగా ఈ ప్రక్రియ చేపట్టినట్టు తెలిపారు పట్టణ పరిధిలో ఉన్న 15 సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ వేగవంతంగా జరుగుతున్నట్లు తెలిపారు అయితే సామర్లకోట పట్టణంలో జగనన్న ఇల్లు కింద 4916 మందికి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు కొన్ని సచివాలయాల్లో చాలామంది ఇంకా రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి ముందుకు రావడంలేదని వారు త్వరితగతిని వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని కోరారు. పట్టణంలో ఇల్లు తీసుకున్న ప్రతివారు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా వారి కేటాయించిన సచివాలయంలో చేసుకోవాలని కమిషనర్ తెలిపారు.

జిల్లాకు స్ఫూర్తిగా నిలిచిన దేవరపల్లి మహిళా క్రికెట్ బృందం

- కోచ్‌ల శ్రమకి తగ్గ ఫలితం సాధించారు
- జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన ప్రతీ ఒక్కరూ విజేతలే...
- కలెక్టరు - మాధవీలత, జెసి -బీతేజ్ భరత్

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : తూర్పు గోదావరీ జిల్లా పేరును రాష్ట్ర స్థాయిలో దేవరపల్లి సచివాలయం మహిళా క్రికెట్ టీమ్ ఉత్తమ ప్రదర్శన ఇచ్చి ద్వితీయ స్థానంలో నిలిచిన మరేందరికో స్ఫూర్తిగా నిలిచారని జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ లు అభినందించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో దేవరపల్లి సచివాలయం బృంద సభ్యులు ఆడుదాం ఆంధ్రా మహిళ క్రీకెట్ క్రీడాకారులను కలెక్టర్ మాధవీలత, జేసీ తేజ్ భరత్ ప్రత్యేకంగా అభినందించారు. కెప్టెన్ చింతపల్లి కవిత నేతృత్వం లో కలెక్టర్ ను కలిసి, వారు సాధించిన ట్రోఫీ నీ ప్రదర్శించారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రికి వచ్చిన ఆలోచనతో నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా పోటీలలో జిల్లా కు ప్రాతినిధ్యం వహించిన, గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరూ స్ఫూర్తి నివ్వడం జరిగిందనీ పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన ఐదు క్రీడల్లో దేవరపల్లి సచివాలయం 1 మహిళల క్రికెట్ టీమ్ విజేతలు కావడం ద్వారా జిల్లా ప్రతిష్టను మరింత ఇనుమడింప చేశారని అభినందించారు. గత 45 రోజులుగా పడ్డ శ్రమకి ఈ ఫలితం ఎంతో ఉపశమనం కల్గించింది అని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్, స్పోర్ట్స్ అధికారులు, ఇతర జిల్లా అధికారులు, సిబ్బంది కృషికి గుర్తింపుగా మీ విజయం నిలిచిందని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ మాట్లాడుతూ, రాష్ట్రస్థాయిలో క్రికెట్ విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచిన మహిళల బృందం వారిలోని ప్రతిభను చాటేందుకు గొప్ప వేదికగా సద్వినియోగం చేసుకోవడం వారిలోని పట్టుదలకు నిదర్శనం అన్నారు. ఒడి దుడుకులను అధిగమించి క్రీడల్లో మహిళలు సాధించిన విజయం ఎంతో సంతోషాన్ని కలిగించిందన్నారు. విజయం సాధించడం లో కోచ్ ల యొక్క కృషి, శ్రమ అభినందనీయం అన్నారు. రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలలో రెండో స్థానంలో నిలిచిన కలెక్టర్ ను కలిసిన వారిలో తూర్పు గోదావరీ జిల్లా మహిళల జట్టులో దేవరపల్లి సచివాలయం క్రికెట్ బృందం లో చింతపల్లి కవిత (కెప్టెన్) పట్టపగలు శ్రీవల్లి, ఎలపోలు తేజేస్వి, గేదల హేమ మాధురి , ఖండవల్లి జాహాన్వీ, ఖండవల్లి తేజ శ్రీ, ఓరుగంటి హేమలత, పిన్నమణి సుచిత్ర లక్ష్మి , శెట్టి మంజుల, శెట్టి ప్రసన్న, తంగెళ్ల చిన్న బుజ్జి, తంగెళ్ల ఉమాదేవి, తంగెళ్ల వెంకట సౌజన్య , ఉద్దండ రమ్యశ్రీ , ఉప్పలపాటి జ్యోతిర్మయి, ఉప్పలపాటి సంధ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్, స్పోర్ట్స్ అధికారులు బి వి జి నాగేంద్రన్, తదితరులు ఉన్నారు.

ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సోదరులకు, ఆర్డిఓకి..

- గ్రామంలో పలుచోట్ల అక్రమ భూ కబ్జాలు
- కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూముల్ని కాపాడండి మహాప్రభు..!

సామర్లకోట, మేజర్ న్యూస్ : పనసపాడు ఏడి బి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించడానికి వచ్చిన కాకినాడ రెవెన్యూ అధికారి ఆర్డిఓ ఇట్ల కిషోర్‌కి రాజ్యాధికార పార్టీ శెట్టి బలిజ ఐక్య రక్షణ చైతన్య శిక్షణ సేవా సంఘం కాకినాడ జిల్లా అధ్యక్షులు రాయుడు మోజేష్ బాబు గ్రామంలో పలుచోట్ల అక్రమాల కబ్జాల అనధికార లేఔట్, లేఔట్‌లో రోడ్లు కబ్జా, సేల్స్ బిల్డింగులు, ప్లాన్ అప్రూవల్ లేకుండా మూడు నాలుగు అంతస్తులు బిల్డింగులు పంచాయతీ ఎం బుక్కులో తప్పుడు అక్రమ రికార్డులు పంచాయతీ సెక్రెటరీ అమ ర్నాథ్ రెడ్డి పలు ఆరోపణలు ఎదుర్కొంటున్నా జిల్లా అధికారులు అధికార పార్టీ అండదండలతో చూసి చూడలేనట్టుగా వదిలేస్తున్నారని ఏ డి బి రోడ్డు ప్రక్కన పనసపాడు బండిబాట భూమి రహదారి సర్వే నంబర్ 233 ఎకరం 11 సెంట్లు కోట్లు విలువచేసే ప్రభుత్వ భూమి కబ్జా అయిందని స్పందన కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన జిల్లా పంచాయతీ డిపిఓ, మండల ఎం డి ఓ, ఎమ్మార్వో, గ్రామ సెక్రెటరీ, గ్రామ వీఆర్వో, గ్రామ సర్వేరు అక్రమ కబ్జాదారుల దగ్గర మామూలు మత్తులో మునుగుతున్నారని ఎస్సీఎస్టీ బీసీ క్రిస్టియన్ ముస్లింలకు గ్రామంలో స్మశానాలు లేకుండా చేశారని మోజేష్ బాబు ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్లి ఆవేదన వ్యక్తం చేశారు . గ్రామ రెవెన్యూ విఆర్ఓ భాష గ్రామ రెవెన్యూ సర్వేరు పై ఆర్డిఓ ఆగ్రహం వ్యక్తం చేశారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలో 15 మంది విద్యార్థులు ఎంపిక

సామర్లకోట, మేజర్ న్యూస్ : సామర్లకోట ప్రగతి మహిళా డిగ్రీ కాలేజీలో చదువుతున్న విద్యార్థినీలలో 15 మంది విద్యార్థునులు క్యాంపస్ ఇంటర్వ్యూ లలో ఎంపికయ్యారని ప్రగతి విద్యా సంస్థల చైర్మన్ నూతలపాటి పూర్ణచందర్రావు తెలియజేశారు. ఈ సందర్భంగా బుధవారం కాలేజీ ఆవరణలో ఎంపికైన విద్యార్థు నులను ఆయన అభినందించారు.ప్రగతి విద్యాసంస్థల ఏజీఎం సాధినేని అనిల్ బాబు మాట్లాడుతూ పిఠాపురంలో జరిగిన హాఫ్ క్యాంపస్ ఇంటర్వ్యూలలో డిగ్రీ మూడో సంవత్సరం చెందిన 15 మంది విద్యార్థునులు డైకిన్,క్రాప్‌వన్, జీజే సొల్యూషన్స్ కంపెనీ లలో ప్లేస్మెంట్స్ సాధించారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో సి హెచ్ ఆర్ సత్యనారాయణ ,కళాశాల ప్రిన్సిపల్ జీ నరేష్ ,అధ్యాపకు బృందం విద్యార్థునులను అభినందించారు.

వృద్ధాప్య దశలో ఉన్న తల్లితండ్రుల సంరక్షణ బాధ్యత పిల్లలు తీసుకోవాలి

- తల్లితండ్రులు సంరక్షణ పిల్లల కనీస బాధ్యత
- వృద్ధుల సంరక్షణ కోసం చట్టాలు అమలు చెయ్యడం జరుగుతోంది
- జుజ్జవరపు బంగారయ్య దంపతుల సమస్య తెలుసుకున్న కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : వృద్యాప్యంలో ఉన్న తల్లితండ్రులను చూసే బాధ్యత పిల్లలను స్వీకరించాలని, వారీ విషయంలో అలక్ష్యం వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా మెజిస్ట్రేట్ మరియు కలెక్టర్ కె. మాధవీలత పేర్కొన్నారు.బుధవారం ఉదయం కలక్టరేట్ లో తూర్పుగోదావరి జిల్లా, రంగంపేట మండలం, రంగంపేట గ్రామంకు జుజ్జవరపు బంగారయ్య (84) వారి భార్య జుజ్జవరపు లక్ష్మి కాంతం (76) కలిసి తమ కుమారుడు ఇంటి నుంచి బయటకు పంపేశారనీ, తమ కష్టార్జితం తో సంపాదించుకున్న ఇంటినీ స్వాధీనం చేసుకుని, నిలవ నిడలేకుండా చేశారని తమ ఆవేదనని కలెక్టర్‌కి విన్నవించారు. తమని సంరక్షిస్తున్న చిన్న కుమార్తె నుకూడా తమ కుమారుడు భయభ్రాంతులకు గురిచేస్తున్నట్లు తెలియ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, వృధ్యాప్యంలో ఉన్న తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించిందనీ అన్నారు. వృద్ధ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం, మెయింటెనన్స్ యాక్ట్ 2007 పేరుతో దీన్ని అమలులోకి తీసుకొచ్చా రన్నారు. కేంద్రం రూపొందించిన చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా నిబంధనలు రూపొందించడం జరిగిందన్నారు. మన కోసం అహర్నిశలు శ్రమించి వృద్యప దశలో ఉన్న తల్లితండ్రులను పరిరక్షించడం వ్యక్తిగత బాధ్యత అని స్పష్టం చేశారు.వృధ్యాప్యంలో ఉన్న తల్లిదండ్రుల విషయంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా పార్లమెంటు ఓ చట్టాన్ని రూపొందించిందనీ అన్నారు.

వృద్ధ తల్లిదండ్రులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం, మెయింటెనన్స్ యాక్ట్ 2007 పేరుతో దీన్ని అమలులోకి తీసుకొచ్చారనీ అన్నారు. కేంద్రం రూపొందించిన చట్టానికి అనుగుణంగా నిబంధనలు రూపొందించడం జరిగిందన్నారు. మన కోసం అహర్నిశలు శ్రమించి వృద్యప దశలో ఉన్న తల్లితండ్రులను పరిరక్షించడం వ్యక్తిగత బాధ్యత అని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, 2011 డిసెంబర్ 28 వ తేదీన జీవో నం. 49 ని దానికి అనుగుణంగా విడుదల చేసిందనీ, అందులో భాగంగా తల్లితండ్రులు జిల్లా స్థాయి మెజిస్ట్రేట్ గా ఉన్న కలెక్టర్ తో పాటుగా జిల్లా పోలీస్ అధికారులు కూడా సీనియర్ సిటిజన్లకు సంబంధించి కేసుల విచారణ, వాటి పురోగతిని పర్యవేక్షించాల్సి ఉంటుంది. సంభందిత రెవెన్యూ డివిజన్ అధికారి ఆధ్వర్యంలో అప్పిలైట్ అధికారి హోదా లో దరఖాస్తులను స్వీకరించి తదనుగుణంగా ఉత్తర్వులు జారీ చేస్తారని పేర్కొన్నారు. కలెక్టర్ మాధవీలత స్పందించి తగు చర్యలు తీసుకోవాలనీ రెవెన్యూ, పోలీసు అధికారులు ఆదేశించడం జరిగింది.

మార్చి 3వ తేది పల్స్ పోలియో కార్యక్రమం నిర్వాహణ

- జిల్లాను పోలియో రహిత జిల్లాగా తీర్చి దిద్దుదాం

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లాను పోలియో రహిత జిల్లాగా తీర్చి దిద్దుదామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. కె వెంకటేశ్వరరావు, వైద్యాధికారులకు, వైద్యంకి సూచించారు. బుధవారం స్థానిక శ్రీ వెంకటేశ్వర ఆనం. కళాకేంద్రంలో మార్చి 3 వ తేదిన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమం ఫై వైద్యాధి కారులు, వైద్య సిబ్బంది తో నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి డిఎంహెచ్ఓ డా. వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై పలు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ డా. కే. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో 0-5 సంవత్సరాలు గల పిల్లలు 1,88,772 ఉన్నారని ఈరందరికీ పోలియో వాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలియ జేశారు. ఈ మేరకు జిల్లాలో 1060 పల్స్ పోలియో కేంద్రాలతో పాటు ప్రయాణంలో ఉండే వారి కోసం బస్సు స్టాండ్ మరియు రైల్వే స్టేషన్‌లో 62 కేంద్రాలు, 42 మొబైల్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో చిన్నారులందరికీ పోలియో వాక్సిన్ అందించే నిమిత్తం 4657 మంది ఆరోగ్య సిబ్బంది ని వినియోగించనున్నట్లు తెలిపారు. మార్చి 3 వ తేదిన నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమంలో జిల్లాలోని చిన్నారులకు నూరు శాతం పోలియో వాక్సిన్ వేసే విధంగా కార్యా చరణ రూపొందించామని ఆయన పేర్కొన్నారు. శిక్షణా కార్యక్ర మంలో వరల్డ్ హెల్త్ ఆర్గనైజషన్ మెంబర్ డా.జాన్ జ్యూ డే జూసఫ్, జిల్లా ఇమ్యూ నై జేషన్ ఆఫీసర్ డా.ఎన్ రాజకుమారి. కొవ్వూరు డిప్యూటీ డిం ఎమ్ క& హెచ్ ఓ డా సంధ్య, రాజమండ్రి డిప్యూటీ డి ఎమ్ & హెచ్ ఓ డా.శ్రీహరి, మెడికల్ ఆఫీసర్స్, సూపర్ వైజార్ లు తదితరులు పాల్గొన్నారు.

విద్యా బాలమందిర్‌లో వసంత పంచమి వేడుకలు

కొత్తపేట, మేజర్ న్యూస్ : డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం కొత్తపేట విద్యా బాల మందిర్‌లో వసంత పంచమి వేడుకలు విద్యార్థులచే బ్రహ్మాండంగా జరుపుకున్నారు. పాఠశాలలో గల సరస్వతి దేవి విగ్రహాన్ని పుష్పాలతో అలంకరించి నారికేళం, ప్రసాదాలు సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజించారు. మనలో ఉన్నటువంటి అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞాన కాంతి రేఖలు ఇవ్వాలని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్ అనురాధ గారు ప్రధాన ఉపాధ్యాయులు నూకపేయి శివరత్నం ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

అల్లవరం మండలంను ప్రథమ స్థానంలో ఉంచడానికి ప్రయత్నిస్తా - ఎంపిడిఓ

అల్లవరం, మేజర్ న్యూస్ : బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బందితో ఎంపిడిఓ సమావేశం నిర్వహించి ఆరోగ్యశ్రీ కార్డ్స్ పంపిణీ, త్రాగు నీరు, పారిశు ధ్యం, పన్నుల వసూలు, బిపిడిపి, జిపిడిపి తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జిల్లా ఎంపిడిఓల సంఘం అధ్యక్

వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.10 లక్షలు విరాళం

ఆత్రేయపురం, మేజర్ న్యూస్ : కోనసీమ తిరుమలగా కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి వారి అన్నదాన భవన నిర్మాణానికి చంద్రా పురానికి చెందిన కే.వెంకటనారాయణ దంపతులు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించి, స్వామి చరిత్ర గురించి వివరించారు. చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, డిసి భూపతిరాజు కిషోర్ కుమార్, కమిటీ సభ్యులు, సిబ్బంది స్వామివారి చిత్రపటాన్ని అందించారు.

అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సర్పంచ్ విజయలక్ష్మికి సత్కారం

అల్లవరం, మేజర్ న్యూస్ : 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చేతుల మీదగా ఉత్తమసేవ అవార్డును అందుకున్న అల్లవరం మండలం బోడసకుర్రు గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మికి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం కమసాల మామిడి నందు అభినందన సభ ఏర్పాటుచేసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మోసగంటి దుర్గారావు, మాజీ సర్పంచ్ దొమ్మేటి శ్యాం ప్రకాష్, చెలిబోయిన రమేష్, బత్తుల నకులరాజు, అయిల నాగేశ్వరరావు, చింతం శ్రీను, విప్పర్తి రామకృష్ణ, అంబటి లక్ష్మణరావు, సాపేభూషణం, నాగవరపు ఈశ్వరరావు, ముత్తాబత్తుల శ్రీమన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన హౌసింగ్ పి.డి

– కొమరగిరి లేఅవుట్ తనిఖీ

కాకినాడ, మేజర్ న్యూస్ : గృహనిర్మాణశాఖ కాకినాడ జిల్లా నూతన ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా ఎన్.వి.వి. సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఆయన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సీఈవోగా, కాకినాడ ఆర్డీవోగా పని చేశారు. రెవెన్యూశాఖలో విశేష అనుభవం ఉంది. రెవెన్యూశాఖకు చెందిన సత్యనారాయణకు హౌసింగ్ పిడిగా పోస్టింగ్ ఇచ్చారు. బుధవారం మంచిరోజు కావడంతో బాధ్యతలు చేపట్టారు.

గతంలో వివిధ జిల్లాలలో డిఆర్ఓ, జాయింట్ కలెక్టర్-2, డిఆర్‌డిఏ పిడి తదితర పోస్టులలో పనిచేశారు. ఇన్చార్జ్ పి.డి. శ్రీనివాస్ నుంచి బాధ్యతలు తీసుకున్నారు. జిల్లాలో గృహనిర్మాణాలు వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటానని నూతన పి.డి. సత్యనారాయణ తెలిపారు. ఎన్నికల కోడ్ వస్తే బిల్లులు ఆగిపోతాయని ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, ఇది నిరంతర ప్రక్రియ, బిల్లులు చెల్లింపులు జరుగుతాయని భరోసా కల్పించారు.

జిల్లావ్యాప్తంగా దాదాపు లక్ష ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయి అన్నారు. గృహనిర్మాణ ఇంజనీర్లు గుప్తా, సోమిరెడ్డి, నాగభూషణం, ఎల్.శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి తదితరులు కలిసి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన రోడ్లు భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా, శాసనసభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, కురసాల కన్నబాబు, కాకినాడ ఎంపీ వంగా గీత, జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ప్రవీణ్ ఆదిత్య లని మర్యాదపూర్వకంగా కలిశారు. కాకినాడ నగర లబ్ధిదారులకు పిఠాపురం నియోజకవర్గం యు.కొత్తపల్లి మండలం కొమరగిరిలో కేటాయించిన ఇళ్లస్థలాలకు సంబంధించిన నిర్మాణాలు పరిశీలించారు. 16,600 మందికి ఇక్కడ ఇళ్లు కేటాయించారు. దీంతో ఈ నిర్మాణాల గురించి ఆరా తీశారు. పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. బిల్లులు పెండింగ్ ఉంటే తన దృష్టికి తీసుకురావాలి అన్నారు. ఏఈ సోమిరెడ్డి పూర్తి వివరాలు అందజేశారు. నిర్మాణాలు జాప్యంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక్కడ ఇళ్ల నిర్మాణ ప్రగతి, ఇళ్లస్థలాల కేటాయింపు తదితర అంశాలను ఏఈ సోమిరెడ్డి ఆయనకు వివరించారు. వచ్చే నెలలో గృహప్రవేశాలు చేసే విధంగా నిర్మాణాలు పూర్తిచేయించే బాధ్యతలు ఏఈ లు తీసుకోవాలని పిడి సత్యనారాయణ ఆదేశించారు.

ఘనంగా మీసాల వేణుగోపాలస్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం

ఆత్రేయపురం,మేజర్న్యూస్ : మండల పరిధిలోని పులిదిండి గ్రామంలో వేంచేసియున్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన రుక్మిణి సత్యభామ సమేత మీసాల వేణుగోపాలస్వామి విగ్రహ, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం బుధవారం ఘనంగా జరిగింది. ధూప దీప నైవేద్యాలు నోచుకోని ఆలయాల పునరుద్ధరణ పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షలు, గ్రామస్తులు సమకూర్చిన 35 లక్షల రూపాయల విరాళాలతోఆలయాన్నిపునర్నిర్మానంచేశారు. దీంతో పాటు గ్రామంలో చింతాలమ్మతల్లి ఆలయ నిర్మాణం చేశారు. వేదపండితులు శాస్త్రోక్తంగా విగ్రహ ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి పులిదిండి గ్రామంలో శ్రీవాణి ట్రస్ట్ నిమిత్తం రూ.10 లక్షలు మంజూరు చేసివెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. స్వామివారిని ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు, నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, మండల పార్టీ కన్వీనర్ కనుమూరి శ్రీనివాస రాజు, ఎంపీపీ కొండాఅన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయి బాబా, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు, రాష్ట్ర ఔట్సోర్సింగ్ డైరెక్టర్ కప్పల శ్రీధర్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముదునూరి రామరాజు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు స్వామివారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాట్లను ఆలయ కమిటీ సభ్యులు, సర్పంచ్ కనుమూరి సూర్య సుందరి, సీతాకుమారి నరసింహారాజు పర్యవేక్షించారు.

ఇనోదయ హాస్పిటల్‌లో అరుదైన 'స్పైగ్లాస్' కొలంజియోస్కోపి విజయవంతం

కాకినాడ, మేజర్ న్యూస్ : గత కొద్దికాలంగా కడుపు నొప్పి మరియు కామెర్లతో బాధపడుతున్న ప్రతాప్‌నగర్‌కు చెందిన 59 సం॥ల వ్యక్తికి స్థానిక నాగమల్లితోట జంక్షన్‌లో గల ఇనోదయ హాస్పిటల్‌లో అడ్వాన్స్‌డ్ కొలంజియోస్కోపి విజయవంతంగా నిర్వహించారు. ఇతనికి పరీక్షలు నిర్వహించగా పసరు నాళం (సిబిడి) లో 4సెం.మీ రాయి ఉందని గుర్తించి అడ్వాన్స్‌డ్ స్పైగ్లాస్ కొలంజియో స్కోపి మరియు ఇఆర్‌సిపి స్కోపి, ఇహెచ్ఎల్ పద్ధతి ద్వారా ఆ రాయిని మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డా॥ అరుణ్ కార్యంపూడి మరియు సర్జికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డా॥ గొడవర్తి రామ్మోహన్ సంయుక్తంగా తొలగించారు. సాధారణంగా ఈ విధంగా బాధపడుతున్న వ్యక్తులకు సర్జరీ ద్వారా దీనిని తొలగిస్తారు, కానీ అడ్వాన్స్‌డ్ స్పైగ్లాస్ కొలంజియోస్కోపి ద్వారా దీనిని తొలగించి ఈ వ్యాధితో బాధపడుతున్న వ్యక్తిని 24 గంటల లోపే తిరిగి ఇంటికి పంపించడం జరిగిందని చెప్పారు. ఈ సందర్భంగా హాస్పిటల్ డైరెక్టర్ డా॥ గొడవర్తి రామ్మోహన్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా మెట్రోనగరాలకు వెళ్ళనవసరం లేకుండా అత్యాధునిక పరికరాలు, అధునాతన విధానాలతో అడ్వాన్స్‌డ్ ఇఆర్‌సిపి స్కోపి మరియు పివోఇఎం ని ఇనోదయ హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు.

ఆరడుగుల స్థలం కోసం అవస్థలు

– స్మశాన వాటిక లేక గ్రామ ప్రజల ఇబ్బందులు

ఎటపాక, మేజర్ న్యూస్ : స్వాతంత్ర భారతంలో ఇంకా నీరు, తిండి, గుడ్డకే కాదు.. చస్తే పాతిపెట్టడానికి స్థలం కూడా లేక కొందరు అవస్థలు పడుతున్నారు. మనిషి బతికినన్ని రోజులూ ఎక్కడైనా ఏదోలా బతికేయొచ్చు. కానీ అదే మనిషి చనిపోతే అంతిమ సంస్కారాల కోసం జానెడు స్థలం లేని దుస్థితి నెలకొంది. ఏళ్లు గుడుస్తున్నా, పాలకులు మారుతున్నా, తమ తలరాతలు మారడం లేందంటూ గుండాల కాలనీ గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వానికి, స్థానిక నాయకులకు శ్మశానవాటిక సమస్యపై ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా, వేడుకున్నా పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం గుండాల కాలనీ గ్రామంలో స్మశానవాటిక లేక గ్రామ ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఆ గ్రామంలో ఒక మనిషి మరణిస్తే సుమారు 3 కిలోమీటర్లు దూరం వున్న గోదావరి ఒడ్డున దహన సంస్కారాలు చేయవల్సి వస్తుంది. ఆ మూడు కిలోమీటర్లు దూరంలో వున్న గోదావరి ఒడ్డుకు తీసుకెళ్లాడానికి డబ్బులు వున్న వ్యక్తులు వాహనాలతో తీసుకెళ్తుంటే, డబ్బు లేనివారి పరిస్థితి చెప్పలేం. ముఖ్యంగా గోదావరి వరదల సమయంలో ఎవరైనా మరణిస్తే ఎటు తీసుకొనివెళ్లాలో తెలియని స్థితి ఆ గ్రామ ప్రజలది. ఆ సమస్య తెలుసుకొని, ఆ సమస్యను సూర్య పత్రికలో ప్రచురించగా, ఆ కథానానికి స్పందించిన అప్పటి జిల్లా కలెక్టర్ ఎటపాక తహసీల్దార్‌గా పనిచేసిన చాట్ల వెంకటేశ్వర్లుకి స్మశానవాటికకు స్థలం కేటాయించి, స్మశానవాటికను నిర్మించమని ఆదేశించడం జరిగింది. ఆయన ఆదేశాల మేరకు ఎటపాక తహసీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు గుండాల కాలనీ గ్రామంలో కొంత స్థలానికి కేటాయించడం జరిగింది. దాంతో ఆ గ్రామ ప్రజలు జిల్లా కలెక్టర్‌కి, తహసీల్దార్ వెంకటేశ్వర్లుకి కృతజ్ఞతలు తెలిపారు. కొన్ని అనివార్య కారణాల వలన ఆ నిర్మాణం ఆగిపోయింది. ఆ స్థలం ఇప్పుడు కబ్జాకు గురి అయింది. దాంతో ఆ గ్రామ ప్రజల కథ మొదటికి వచ్చింది. ఆ నిర్మాణం ఎప్పుడు మొదలవుతుందో, ఆ గ్రామ ప్రజల కష్టాలు ఎప్పుడు తిరుతాయో అని వారు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆ స్మశానవాటిక నిర్మాణం పనులు చేపట్టాలని ఆ గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

36వ డివిజన్‌లో జనసేన 'మేము సిద్ధం' కార్యక్రమం

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ సిటిలో జనసేన పార్టీ పి.ఏ.సి సభ్యులు మరియు కాకినాడ్ సిటీ ఇంచార్జ్ ముత్తా శశిధర్ నాయకత్వంలో స్థానిక 36 వ డివిజన్ బాలాజీ చెరువు సెంటర్ దగ్గరగల శ్రీ సత్యనారాయణ స్వామివారి ఆలయం సమీపంలో కాకినాడ సిటీ సహాయ కార్యదర్శి మిరియాల హైమవతి ఆధ్వర్యం లో బుధవారం డా.బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగం పునరుద్ధరించడానికి యుద్ధానికి మేము సిద్ధం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముత్తా శశిధర్ మాట్లాడుతూ ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలు పాటించాలిసిన విధివిధానాల ను మనరాజ్యాంగంలో డా. బి.ఆర్.అంబేద్కర్ స్పష్టంగా పేర్కొనడం జరిగిందనీ కానీ నేటి ఈ వై.ఎస్.ఆర్. ప్రభుత్వం రాజారెడ్డి రాజ్యాంగం అమలుచేస్తూ దౌర్జన్యాలు దారుణాలతో ప్రజాస్వామ్యాన్ని అణచివేస్తోందన్నారు. ఈ వై.సి.పి. ప్రభుత్వం ప్రజాసంక్షేమం వదిలిపెట్టి పూర్తిగా అక్రమార్జనే ధ్యేయంగా ప్రజాధనాన్ని లూటీ చేస్తోందనీ, ఈ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పాలించే హక్కు కోల్పోయాడన్నారు. రాష్ట్రంలోశాంతిభద్రతలు పూర్తిగా సన్నగిల్లాయనీ ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతికే పరిస్థితి దాపురించిందని వాపోతున్నారన్నారు. కాకినాడలో ప్రభుత్వం చేతిలో ఉండవలసిన పవర్ వ్యక్తుల చేతిలోకి వెళ్ళిపోయిందనీ, ద్వారంపూడి ప్రభుత్వ వ్యవస్థలను నిర్వీర్యం చేసి సొంతంగా సమాంతర ప్రభుత్వాన్ని రాజరెడ్డి రాజ్యాంగంతో నడుపుతున్నారన్నారు. సిద్ధం సిద్ధం అని ప్రచారం చేస్తున్న ఈ ముఖ్యమంత్రిని జనసేన పార్టీ సూటిగా ప్రశ్నిస్తోందనీ రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలుచేస్తున్న మీకు నైతిక అర్హత ఉందా అంటూ, రాబోయే ఎన్నికలలో అన్ని వర్గాల ప్రజలూ వీళ్ళను ఇంటికి సాగనంపడానికి మేమూ సిద్ధం అంటున్నారని నినందించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ వార్డు అధ్యక్షులు సుంకర సురేష్, సాధనాల గంగాధర, బిల్లారిశెట్టి రాజేశ్వరి, మిరియాల చినబాబు, సత్యంశెట్టి సురేష్, జిల్లా కార్యదర్శి ఆట్ల సత్యన్నారాయణ, జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కృష్ణ, సిటీ ఉపాధ్యక్షులు అడబాల సత్యనారాయణ, రమణారెడ్డి, వాడ్రేవు లోవరాజు, చోడిశెట్టి శ్రీమన్నారాయణ, ఆకుల శ్రీనివాస్, మనోహర్ గుప్తా, అగ్రహారపు సతీష్, మావులూరి సురేష్, వాసిరెడ్డి సత్యకుమార్, దారపు శిరీష, బోడపాటి మరియ, బట్టు లీల, బండి సుజాత, సోనీ ఫ్లోరెన్స్, దుర్గ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు శ్రీ ముత్యాలమ్మ ఆలయ ప్రతిష్ట ఆహ్వానపత్రిక

పి.గన్నవరం, మేజర్ న్యూస్ : పి.గన్నవరం మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు అంబటి భూలక్ష్మి కోటేశ్వరరావు దంపతులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును మంగళగిరిలోని ఆయన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 25వ తేదీన మండలంలోని ముంగండ గ్రామంలో నిర్వహించనున్న శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ప్రతిష్ట మహోత్సవానికి హాజరుకావాలని వారు చంద్రబాబును కోరుతూ ఆహ్వాన చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అంబటి సత్య మణికంఠ, పెచ్చెట్టి వెర్రియ్య, తదితరులు ఉన్నారు.

రైతులపై నిర్బంధకాండకు నిరసనగా 16న బంద్

రంపచోడవరం, మేజర్ న్యూస్ : పంజాబ్, హర్యానా రైతాంగంపై మోడీ ప్రభుత్వం అమానుష నిర్బంధకాండను ప్రజాస్వామికవాదులు అందరూ ఖండించాలని రైతు కూలీ సంఘం ఆంధ్రప్రదేశ్ కన్వీనర్ ఎస్.ఝాన్సీ, ఏజెన్సీ గిరిజన సంఘం గౌరవ అధ్యక్షులు ఇల్లా రామిరెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 16న జరుగుతున్న అఖిల భారత గ్రామీణ బందును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కోసం, రైతు రుణాల మాఫి కోసం, ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలమైన తర్వాత, 13వ తేదీన ముందుగా ప్రకటించిన విధంగా 'చలో ఢిల్లీ' కి రైతు సంఘాలు పిలుపునిచ్చాయన్నారు. వేలాది మంది రైతాంగం పంజాబ్ నుండి హర్యానా హర్యానా సరిహద్దులకు చేరుకున్న రైతాంగంపై శంభూ వద్ద, కనుసూరు వద్ద రెండు సరిహద్దు ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలు, హర్యానా రాష్ట్ర పోలీసులు మోహరించుకొని రైతులపై దాడులు చేశారని తెలిపారు. డ్రోన్‌లు సహాయంతో రైతాంగంపై భాష్పవాయువు తూటాలు వెదజల్లేరని, నీళ్ళ ట్యాంకులతో రైతులపై విరుచుకుపడ్డారని, దాదాపు 60 మంది రైతాంగం ఈ అమానుష దాడుల్లో గాయాల పాలయ్యారన్నారు.

సంయుక్త కిసాన్ మోర్చా నాయకత్వన 2021లో దాదాపు 18 నెలలపాటు రైతాంగం పోరాడి, 700 మందిని ప్రాణత్యాగం చేసిన ఫలితంగా మూడు నల్ల చట్టాలను రద్దు చేస్తున్నట్టు మోడీ ప్రభుత్వం ప్రకటించిందని, కానీ అదే సమయంలో పంటలన్నిటికీ కనీస మద్దత ధరలకు చట్టబద్ధత కల్పించే విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకు వేయలేదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆహార ఉత్పత్తి క్రమాన్ని, వ్యవసాయ రంగాన్ని కార్పొరేటీకరించడానికి, విదేశీ స్వదేశీ దళారీల పరం చేయడానికి చర్యలు తీసుకుంటూనే ఉందన్నారు. సెంట్రల్ వేర్హౌస్ గోడౌన్లను ఆదానీలకు అప్పగిస్తున్నదని, ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగం వీధుల్లోకి రావడం తప్ప మరో మార్గం లేదన్నారు. స్వామినాథన్ కు 'భారతరత్న' అవార్డు ఇచ్చింది, ఎన్నికల ఓట్ల కోసం తప్ప, స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫార్సులను అమలు చేయడం కోసం కాదని, బిజెపి పాలకులు పంజాబ్ హర్యానా రైతులపై ఎత్తిన లాఠీలతో నిరూపించారన్నారు. పంజాబ్ హర్యానా రైతాంగంపై బిజెపి పాలకుల దారుణ దమనకాండను రైతు కూలీ సంఘం (ఆం.ప్ర) తీవ్రంగా ఖండిస్తుందని, ప్రభుత్వ నిర్బంధం తీరును ఖండించాలని, ఫిబ్రవరి 16న జరిగే భారత గ్రామీణ బంద్‌ను, పారిశ్రామిక సమ్మెలను విజయవంతం చేయాలని యావత్ ప్రజానీకానికి వారు విజ్ఞప్తి చేశారు.

రాజవొమ్మంగిలో పాము కాటుకు గురైన లేగ దూడ

రాజవొమ్మంగి,మేజర్న్యూస్: మండల కేంద్రమైన రాజవొమ్మంగి 99 క్వార్టర్స్ సమీపంలో పాము కాటుకు గురైన లేగ దూడ ప్రాణాలు విడిచింది. బుధవారం ఉదయం పచ్చిక మైదానంలో తల్లి ప్రక్క నరెండు ఆవు దూడలు ఉండగా ఒక లేగ దూడను విష సర్పం కాలు మీదకాటు వేయడంతో నోటి నుండి నురగలుకక్కి ప్రాణాలు విడిచి విగత జీవిగా కనబడటంతో పలువురు మనసుకలిసి వేసింది.

ఫిబ్రవరి 16న బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల ఒకరోజు సమ్మె

– 4జి, 5జి అనుమతులు ఇవ్వాలని డిమాండ్

– వేతసవరణ చేసేంతవరకు పోరాడతామని హెచ్చరిక

కాకినాడ, మేజర్ న్యూస్ : బిఎస్ఎన్ఎల్ సంస్థను ప్రైవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తూ, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనం రూ.26,000 చెల్లించాలని, వేతన సవరణ వెంటనే పరిష్కరించాలని, నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు ప్రమోషన్ పాలసీని అమలు చేయాలని, 2017 నుండి పెన్షన్ సవరణ వెంటనే ఇవ్వాలని, నాలుగు లేబర్ కోట్లు రద్దుచేసి, ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16వ తారీఖున జరిగే ఒకరోజు సమ్మెను జయప్రదం చేయాలని కాకినాడ మెయిన్ రోడ్డు నందు గల బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో భోజన విరామ సమయంలో బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.ఉమామహేశ్వరరావు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్ మాట్లాడుతూ బిఎస్ఎన్ఎల్ ఆధునీకరణకు ప్రభుత్వ నిబంధనలు ఆటంకంగా ఉన్నాయని, ప్రైవేటు టెలికాం ఆపరేట్లర్ల లాభాలను పెంచేందుకు ఉద్దేశపూర్వకంగా అంతర్జాతీయ సంస్థల నుండి 4జి, 5జి ఎక్విప్మెంట్ కొనుగోలుకు కేంద్ర ప్రభుత్వం బిఎస్ఎన్ఎల్‌కు అనుమతులు నిరాకరిస్తుందని విమర్శించారు.

ఇప్పటికీ ఏజెన్సీ ప్రాంతాలలో ప్రజలకు కమ్యూనికేషన్ అందించేందుకు బిఎస్ఎన్ఎల్ సేవలే మూలస్తంభంగా నిలబడిందని, ప్రైవేట్ ఆపరేటర్లు అక్కడి ప్రజలకు సర్వీస్ ఇవ్వడానికి నిరాకరిస్తున్నారని గుర్తుచేశారు. లాభనష్టాలతో సంబంధం లేకుండా ప్రజలకు సేవలు అందించడమే బిఎస్ఎన్ఎల్ మరియు ప్రభుత్వరంగ సంస్థల లక్ష్యమని వివరించారు. అవి ప్రైవేటుపరం కాకుండా కాపాడుకోవడానికి ఉద్యోగులతో కలిసి ప్రజలు కూడా పోరాడాలని పిలుపునిచ్చారు. రిస్ట్రక్చరింగ్ ఆఫ్ మాన్‌పవర్ పేరుతో బిఎస్ఎన్ఎల్‌లో ఖాళీగా ఉన్న లక్ష పోస్టులను రద్దు చేసి నిరుద్యోగుల ఆశలపై నీళ్లు చల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. టిటి, జేఈ, జేటిఓ, జేఏఓ తదితరులకు క్యాడర్ల ఉద్యోగులకు ప్రమోషన్లు నిలిపివేసి ఇటు ఉద్యోగులను, అటు నిరుద్యోగులను, దేశ ప్రజలందరినీ కార్పొరేట్ రాజకీయాలు మోసం చేశాయని అందుకు నిరసనగా ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త ఒకరోజు సమ్మెలో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులతోపాటు బిఎస్ఎన్ఎల్ సేవలు పొందే ప్రజానీకం కూడా సమ్మెకు మద్దతు తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఎన్.ఎల్. ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కె.శివప్రసాద్, మహిళ విభాగం నాయకురాలు డి.జగదీశ్వరి, కుడిపూడి ఉమమహేశ్వరరావు, కె.ప్రభాకరరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రమళ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

16న ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ బందు పిలుపు

ఏలేశ్వరం, మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 16 దేశవ్యాప్త బంధు విజయవంతం చేయండి ఏలేశ్వరంలో ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ పై కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ తెచ్చిన భారత్ న్యాయ సంహిత (హిట్ అండ్ రన్) 2023 చట్టాన్ని రద్దు చేయాలని ,అలాగే రవాణా కార్మికులపై ఏదైనా అనుకోని ప్రమాదం జరిగి ఎవరైనా మరణిస్తే ఆ డ్రైవర్ కు పది లక్షల రూపాయలు పరిహారం, పదేళ్ల జైలు శిక్ష విధించడం చాలా అన్యాయం అన్నారు. ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఫిబ్రవరి 16 దేశవ్యాప్త బంద్ జరుగుతుందని రవాణా కార్మికులు ఈ బంద్ లోని వేలాదిగా పాల్గొనాలని అన్నారు. ఈ బంద్ ను ప్రజానీకం జయప్రదం చేయాలని కోరుతూ స్థానిక లారీ వర్కర్స్ కార్యాలయంలో రవాణా కార్మికులు మండల జనరల్ బాడీ సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం కి సిఐటియు జిల్లా కౌన్సిల్ సభ్యులు రొంగల ఈశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బంద్ పోస్టర్లు ను ఆవిష్కరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు పాకలపాటి సోమరాజు లారీ వర్కర్స్ యూనియన్ నాయకులు కె.సత్యనారాయణ,ఎస్.వెంకటేష్, బి.సురేష్, డి. చిన్నారావు,షేక్ సత్తార్, ఎస్.శ్రీనివాసరావు, ఆర్.నవీన్,బి.వీరబాబు, ఎన్.శ్రీనివాస్, పి.రామకృష్ణ , డి.శివ తదితరులు పాల్గొన్నారు.

కనుల పండుగగా రాధాకృష్ణ విగ్రహ ప్రతిష్ట

రాజమహేంద్రవరం రూరల్, మేజర్ న్యూస్ : రాజమండ్రి రూరల్ కడియం మేకలదిబ్బ సెంటర్‌లో ప్రజా విరాళాలతో నూతనంగా నిర్మించి, సుందరంగా తీర్చిదిద్దిన ఆలయంలో రాదాకృష్ణ విగ్ర ప్రతిష్ట భక్తుల సందోహంతో కనుల పండుగగా జరిగింది. తెల్లవారుజాము నుండి ప్రత్యేక హోమాలు, పూజలు వేద పండితుల మధ్య జరిగింది. విగ్రహప్రతిష్ట పురస్కరించుకొని ఆలయ ప్రాంగణంలో భారీ అన్నసమారాధన ఆలయ కమిటీ సభ్యులు నిర్వహించారు. రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చియ్య చౌదరి, ఎంపీపీ వెలుగుబంటి వెంకట సత్య ప్రసాద్, ఉమ్మడి గోదావరి జిల్లాల జనసేన పార్టీ కోఆర్డినేటర్ కందుల దుర్గేష్, రాష్ట్ర వైకాపా కార్యదర్శి గిరిజాల బాబు, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ బ్యాంక్ మాజీ చైర్మన్ గిరిజాల రామతులసి, కడియం పంచాయతీ ఉప సర్పంచ్ వెలుగుబంటి రఘురామ్, ముద్రగడ జమ్మి, గట్టి నరసయ్య, కడియం జనసేన పార్టీ అధ్యక్షులు చిరుకూరి నాగేశ్వరావు, వనుం సూరిబాబు దర్శించుకుని అన్నదానంలో పాల్గొన్నారు.

జెఈ మెయిన్స్‌లో సామర్లకోట కెఎస్ఎన్ విద్యార్థులు సత్తా..

సామర్లకోట, మేజర్ న్యూస్ : తాజాగా విడుదలయిన జెఈ మెయిన్స్ ఫలితాలలో సామర్లకోట కెఎస్ఎన్ విద్యార్థులు సత్తా చాటారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపాల్ఆర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెఈ మెయిన్స్ పరీక్షల్లో తమ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. దేశావ్యాప్తంగా 12 లక్ష మంది విద్యార్థులు ఈ పరీక్షను వ్రాసారని దానిలో తమ కళాశాలకు చెందిన సానిపిని వర్షిణి సాయి విశిష్ట 96.86, సబ్బరపు దివ్య 94.82, నూనె సిద్ధార్థ 93.7, గవరసాని తనుశ్రీ 90.67, కర్రి సాయి పూజిత, 90.37 దేరా జీవన్ కుమార్ రెడ్డి 88.3, ధర్మాన హరిణి 88.1, కామిశెట్టి ప్రజ్ఞ 88.1సాధించి అత్యుత్తమ ఫలితాలను కనబరిచారన్నారు. పరీక్షకు హాజరయిన విద్యార్థులందరిలో 75 శాతంపైగా విద్యార్థులు జెఇఇ అడ్వాన్స్డ్ పరీక్షకు అర్హత సాధించారని ఎవో వెంకటేశ్వర రావు తెలిపారు. ఇలాంటి ఘనవిజయాన్ని సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ శ్రీను, కరెస్పాండంట్ కుమారి, అధ్యాపకులు పివి సత్యనారాయణ, సత్యనందం తదితరులు అభినందించారు.

జనవాసాల్లోకి జింక పిల్ల, కుక్కల దాడిలో గాయాలు, వైద్యం చేయించిన అటవీ అధికారులు

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : మండలంలోని అప్పలరాజు పేట పాఠశాలలోకి బుధవారం ఉదయం చుక్కల జింక పిల్ల చెంగు చెంగున దూకుతూ ప్రవేశించింది. పాఠశాల విద్యార్థులు పట్టుకునే ప్రయత్నం చేయగా జింకపిల్లకుక్కల దాడికి గురైంది. దీంతో స్థానికులు ఫారెస్ట్ రేంజ్ అధికారి సయ్యద్ సెహన్ కు సమాచారం అందించగా సబ్ డి ఎఫ్ వో శ్రీరామారావు ఆధ్వర్యంలోఫారెస్ట్ సెక్షన్ అధికారి రాము, బీట్ ఆఫీసర్ఎం సూర్య ప్రసాద్, సిబ్బంది హుటాహుటిన వెళ్లి గాయాలతో ఉన్న జింక పిల్లకు వైద్య చికిత్సలు అందించి ఫారెస్ట్ అధికారుల పర్యవేక్షణలో ఉంచారు.

రేపే రథసప్తమి, సూర్య జయంతి

– కళ్యాణ మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి
– సర్వాంగ సుందరంగా ముస్తాబైన సూర్యదేవాలయం

పెదపూడి, మేజర్ న్యూస్ : యావత్ భారత దేశంలోనే శ్రీ వైష్ణవ సాంప్రదాయం రీత్యా పూజలు జరిగే ఏకైక దేవాలయంగా ప్రసిద్ధి గాంచిన పెదపూడి మండలం గొల్లల మామిడాడలోని శ్రీ ఉష పద్మిని ఛాయా సౌజ్ఞ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారి దేవాలయంలో శుక్రవారం రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. సకల జీవకోటికి ప్రత్యక్షదైవంగా భక్తులు కొలుచుకునే శ్రీ సూర్యభగవానుని జయంతి కూడా రథసప్తమి నాడే కావడంతో స్వామి వారి జయంతి ఉత్సవాలకు సర్వం సిద్ధమైనట్లు ఆలయ ఈఓ మోర్త మురళీ వీరభద్రరావు తెలిపారు. హిందువులుమాఘశుద్ధ సప్తమి రోజున రథసప్తమిని అంగరంగవైభవంగా జరుపుకుంటారు. సూర్యభగవానుడు వేరు.., సూర్య గ్రహము వేరు.

ఈ రెండింటిని అన్వయించి పూజించడం మన పూర్వీకుల అనాగరికతకు అద్దం పడుతుంది. సూర్యగోళము మండుతున్న అగ్నిగోళం కాబట్టి సూర్యభగవానుడు కన్యపుమహాముని కుమారుడు తేజోవంతుడు భార్యా, బిడ్డలు ఉన్న దేవతామూర్తి గా పురాణాలూ చెబుతున్నాయి. రథసప్తమి, సూర్యజయంతిని పురస్కరించుకుని జిల్లాలోని అన్ని దేవాలయాల్లోనూ ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు చేస్తున్నారు. పెదపూడి మండలంలోని గొల్లలమామిడాడలో గల శ్రీ ఉషా, పద్మిని, ఛాయా, సౌజ్ఞ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి జయంతి, రథసప్తమి వేడుకలు శుక్రవారం నిర్వహించనున్నారు. లోకసాక్షి ఐన ఆ సూర్యభగవానుని దర్శించి ఆయన కరుణాకటాక్షాలను పొందే సుదినమే మాఘశుద్ధ సప్తమి అదే ఆయన జన్మ తిథి. అందుకే ఆ రోజున రథసప్తమి గా కూడా జరుపుకుంటారు. సూర్యుడు జన్మించిన ఈ మాఘమాసంలో రథసప్తమినాడు సూర్యుడిని పూజించే అవకాశంలేని వారు ఏదో ఒక ఆదివారం నాడు పూజించినా సత్ఫలితం ఉంటుందని పెద్దలంటారు. రథసప్తమి నాడు సూర్యోదయానికి పూర్వమే స్నానాధికాలు చేసి సూర్యోదయానంతర దానాలు చెయ్యాలి. ఆరోజు సూర్యభగవానుని ఎదుట ముగ్గువేసి ఆవుపిడకలపై ఆవుపాలతో పొంగలిచేసి చిక్కుడాకులపై ఆ పొంగలిని ఉంచి ఆయనకు నివేదన ఇవ్వాలి.ఇతర మాసములలో సప్తమి తిథులకన్నా మాఘమాసమందలి సప్తమి బాగా విశిష్టమైనది. సూర్యుని గమనం ఏడుగుర్రములు పూన్చిన బంగారు రథం మీద సాగుతుందని వేదము చెపుతుంది. సూర్య గమనం ప్రకారం ఉత్తరాయణము, ధక్షిణాయనము అని రెండు విధములు ఆషాడమాసం నుంచి పుష్యమాసం వరకూ ధక్షిణాయనము, సూర్యరథం ధక్షిణాయనంలో ధక్షిణదిశగా పయనిస్తుంది. తర్వాత సూర్యుడు మకరరాశి ప్రవేశం ఉత్తరాయణ ప్రారంభ సూచకము కావునా రథసప్తమి అను పేరు వచ్చినది.

అందుకే ఈరోజు పవిత్ర దినంగా భావించి భారతీయులు సూర్యుని ఆరాధిస్తారు. 'భా' అంటే' సూర్యకాంతి, 'రతి'అంటేసూర్యుడుకావునసూర్యుడిని ఆరదించువారం దరూ భారతీయులు. 'భారతి' అంటే వేధమాత. వేధమాతను ఆరాదించువారు భారతీయులే. మాఘశుద్ధ సప్తమి సూర్యగ్రహంతో సమానము. ఆరోజు అరుణోదయ వేళ స్నాన, జప, అర్ఘ్య ప్రధాన, తర్పణ, ధానాదుల్ని అనేక కోట్ల పుణ్య ఫలములను ఆయురారోగ్య సంపదలను ఇచ్చును. సప్తమినాడు షష్టితిథి కూడా ఉన్నచో షష్టి సప్తమి తిథుల యోగమునకు పద్మమని పేరు. ఈ యోగము సూర్యునికి అత్యంత ప్రీతికరము. ఆ సమయమున ఏడు జిల్లేడు ఆకులను ధరించి నదీ స్నానంను చేసినచో ఏడు జన్నలలో చేసిన పాపములు నశిస్థాయని గర్గ మహాముని ప్రభోదము. జిల్లేడు ఆకునకు అర్కపత్రమని పేరు. సూర్యునికి అర్క అని పేరు. అందువల్ల సూర్యునికి జిల్లేడు అంటే ప్రీతి. ఏడు జిల్లేడు ఆకులూ సప్తాశ్వములకు చిహ్నం మాత్రమే కాక ఏడు జన్మలలో చేసిన పాపములను ఏడు రకములైన వ్యాధులను నశింపజేస్తాయి. ఈ జన్మలోనూ, జన్మాంతరంలోనూ (రెండు), మానసిక, వాచిక, శారీరకములు (మూడు), తెలిసి చేసేవి, తెలియక చేసేవి(రెండు) కలిసి మొత్తం ఏడు పాపములు నేడు రోగాలకు కారణము. రథసప్తమినాడు బంగారము గానీ, వెండిని కానీ, రాగిని కానీ రథమును చేయించి కుంకుమాధులు దీపములతో అలంకరించి అందు ఎర్రని రంగు గల సూర్యుని ప్రతిమ నుంచి పూజించి గురువునకు ఆరథమును ధానమీయవలెనని, ఆ రోజు ఉపవాసముండి సూర్యసంబంధమగు రథోత్సవాధి కార్యక్రమములను చూచుచూ కాలక్షేపం చేయాలని పురాణాలూ చెపుతున్నాయి.

ఇట్లు రథసప్తమి వ్రతముచే సూర్యభగవానుని అనుగ్రహంచే ఆయు:ఆరోగ్యాధి సకల సంపదలు కురియునని పురాణ ప్రభోదము. రథసప్తమి వ్రతము మన సాంప్రధాయమున నిలచియుండుట భారతీయతకు చిహ్నమని పురాణాలు తెలుపుచున్నవి. అందుకేపెదపూడి మండలంలో గల గొల్లలమామిడాడ శ్రీ ఉషా, పద్మినీ,ఛాయా,సౌంజ్ఞనమేత శ్రీ సూర్యనారాయణ స్వామికి ఈనెల16వతేదిన రథసప్తమి, సూర్యజయంతి ఉత్సవాలతో ప్రారంభమయ్యే సూర్య దేవుని కళ్యాణ మహోత్సవాలు ఈ నెల 25 వ తేది వరకు శ్రీ పాంచ రాత్ర ఆగామముగా జరగనున్నాయి. 20వ తేదీ మంగళవారం నాడు స్వామి, అమ్మ వార్ల కళ్యాణ మహోత్సవంతో పాటు బీష్మ ఏకాదశి, రథోత్సవంను అత్యంత వైభవంగా నిర్వహించడంతో పాటు వేలాది గా తరలి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ కమిటీనేత మాజీ జెడ్పిటీసీ సత్తి భగవాన్ రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎంఎం.వీరభద్రరావులు తెలిపారు. కాకినాడ రూరల్ సీఐ పర్యవేక్షణలో పెదపూడి ఎస్ ఐ శోభన్ బాబు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు నిర్వహించనున్నారు.

అన్నవరం దేవస్థానంలో పలు అంశాలపై ట్రస్ట్ బోర్డు సమావేశం

అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా శంఖవరం మండలం అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో బుధవారం ఉదయం 10 గంటలకు ట్రస్ట్ బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశం దేవస్థానం ఈవో కె.రామచంద్ర మోహన్, చైర్మన్ ఐవి రోహిత్ అధ్యక్షతనలో ట్రస్ట్ బోర్డు సభ్యులతో పలు అంశాలపై చర్చించారు. సత్యనారాయణ స్వామివారి దత్త దేవాలయం కోరుకొండ లక్ష్మీనారాయణ స్వామివారి కొండపైకి వెళ్ళు మెట్లు మార్గం అభివృద్ధి పనులు చేయుటకు రూ.60 లక్షలు, ఈనెల కోరుకొండ స్వామివారి వార్షిక కళ్యాణం సందర్భంగా ఆలయ పరిసర ప్రదేశాలలో రంగులు వేయుటకు మూడు లక్షల 75,000, విద్యుత్తు అలంకరణకు నాలుగు లక్షల 25,000, కళ్యాణం రోజున స్టేజి డెకరేషన్, షామియానాలు, కుర్చీలు కార్పెంటలు అద్దెకి తీసుకొనుటకు రూ.1,50,000, ఈనెల 19 నుండి 25వ తేదీ వరకు కోరుకొండలో జరుగు ఉత్సవాలకు అన్నవరం సి.సెక్షన్ విభాగం నుండి 14 లక్షల 50 వేల 948 రూపాయలు, అన్నవరం దేవస్థానంచే కిర్లంపూడిలో నిర్వహించబడుతున్న కళ్యాణమండపమునకు రంగులు వేయుటకు, అభివృద్ధి చేయుటకు రూ.18 లక్షలు, రత్నగిరిపై సత్యదేవుని ఆలయ ప్రదక్షిణకు 300, యంత్రాలయ ప్రదక్షిణకు 200, భక్తుల ఫిర్యాదులపై తదనంతర మీటింగ్ కి ఆలోచించి నిర్ణయం తీసుకొనుట కొరకు, సత్యదేవుని నిత్యాన్నదాన ట్రస్టు, కాటేజ్‌లు, గోసంరక్షణ ట్రస్టులకు లక్ష రూపాయలు ఆపై పది లక్షలు ఇచ్చే దాతలకు సౌకర్యాలు కల్పించుటకు, సహజ భవనం వెనకాల నిర్మాణం చేసిన డార్మెట్రీకి మిగిలిన పనులు చేయుటకు 11 లక్షల 50 వేలు, సత్యదేవ గెస్ట్ హౌస్ 30 వీఐపీ తొలగించిన ప్రాంతంలో మూడు వైపులా రిటైనింగ్ వాల్ నిర్మించుటకు రూ.13,50,000, కొండ దిగువున జూనియర్ కళాశాల నందు ఆడపిల్లలకు టాయిలెట్స్, సెక్యూరిటీ కొరకు చైల్డ్ లింక్ మెస్సు, వివిధ అభివృద్ధి పనులకు 17 లక్షల 50 వేలు, తదితర అంశాలపై చర్చించారు.

ఇంటర్ సర్కిల్ క్రికెట్ ట్రోఫీ కైవసం చేసుకున్న రాజమండ్రీ సర్కిల్ విద్యుత్ సంస్థ బృందానికి సన్మానం

– స్థానిక సర్కిల్ కార్యాలయంలో అభినందన సభ

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : వరుసగా మూడవ సారి మన రాజమహేంద్రవరం సర్కిల్ ఎస్ఈ – టివీఎస్ఏస్ మూర్తి కెప్టెన్సీలో పవర్ ఎపి పవర్ సెక్టార్ ఇంటర్ సర్కిల్ క్రికెట్ ట్రోఫీ కైవసం చేసుకొన్నసం దర్భముగాస్పోర్ట్స్‌కౌన్సిల్ రాజమహేంద్రవరం వారి ఆధ్వర్యములో సత్కార సభ నిర్వహించారు. బుధవారం సాయంత్రం స్థానిక సర్కిల్ ఆఫీస్ నందు ఎపి ఎస్పీ డిసీల్ సంఘ అధ్యక్షులు డిఈ శామ్యూల్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న క్రీడాకారులు అందరినిసత్కరించిజ్ఞాపికలను బహుకరిం చారు. సూపరిం టెండెంట్ ఇంజనీర్ టివీఎస్ఏస్ మూర్తి ఆధ్వర్యంలో మరిన్ని విజయాలు సాధించాలని లక్ష్యంగా వెయ్యడం జరుగుతుందనీ ఉద్యోగులు పేర్కొన్నారు.

ప్రతిభలో వైభవంగా శ్రీపంచమి వేడుకలు

సామర్లకోట,మేజర్న్యూస్ : సామర్లకోట ప్రతిభ పాఠశాలలో ఈరోజు శ్రీపంచమి (వసంత పంచమి) బుధవారం పాఠశాల విద్యార్థులచే శ్రీసరస్వతి పూజ, అధిక సంఖ్యలోతల్లిదం డ్రులచే తమపిల్లలకు నూతనంగా అక్షరస్వీకారానికి పేర్లునమోదు చేయించు కున్నవారి చిన్నారుల కుఅక్షరాభ్యాసవేడుకలు వేదపండితుల ఆధ్వర్యంలో వైభవోపేతంగా జరిగాయి. ఈకార్యక్రమంలో భాగంగ ఎల్కేజీ నుండి 10వ తరగతి చదివే విద్యార్థులతో పాటు పాఠశాల కరెస్పాండెంట్. ఎస్‌విజి ప్రకాష్ మరియు డైరెక్టర్ సుధారాణి ప్రకాష్ దంపతులు సరస్వతీ దేవికి పూజలు నిర్వహించారు. తదుపరిచిన్నారులకు అక్షరాభ్యాసము చేయించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ టి.సునీత, వైస్–ప్రిన్సిపాల్ పి.శ్రీగౌరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, చిన్నారులు– తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని అత్యంత భక్తి శ్రద్ధలతోశ్రీ సరస్వతీదేవి పటాలకు పూజలు చేశారు.

రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ ద్వారా జిల్లాలో రెండు బయో గ్యాస్ ప్లాంట్స్ ఏర్పాటు

– నేడు కాపవరం యూనిట్‌కు వర్చువల్ ద్వారా శంఖుస్థాపన
– కలెక్టర్ మాధవీలత
– ఎమ్మెల్యే తలారి వెంకట్రావు

రాజమహేంద్రవరం,మేజర్ న్యూస్ : కొవ్వూరు మండలం కాపవరం దొమ్మేరు గ్రామంలో 36 ఎకరాలలో 43 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి లక్ష్యంతో 256 కోట్ల రూపాయలు పెట్టుబడితో 270 మందికి ఉపాధి నిచ్చేలా రెండు బయో ప్లాంట్ యూనిట్స్ నెలకొల్పానున్నట్లు జిల్లా కలెక్టర్ డా కే.మాధవీలత పేర్కొన్నారు. బుధవారం స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, కొవ్వూరు మండలం కాపవరం గ్రామంలో "రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్" వారిచే ఏర్పాటు చేయబోయే పరిశ్రమకు కలక్టరేట్‌లో కలెక్టర్ శిలాఫలకం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కె.మాధవీలత వివరాలు తెలియచేస్తూ, రాష్ట్ర పరిశ్రమలు మౌలిక సదుపాయలు, పెట్టుబడులు వాణిజ్యం మరియు సమాచార సాంకేతిక శాఖమాత్యులు గుడివాడ అమర్నాథ్ గా చేతుల మీదుగా వెలగపూడి నుంచి "వర్చువల్" విధానం లో ప్రారంభించడం జరిగిందన్నారు. ఎమ్మేల్యే తలారి వెంకట్రావు మాట్లడుతూ, రాష్ట్రం లో రిలయన్స్ సంస్థ తొలి దశ లో 1024 కోట్ల రూపాయలు పెట్టుబడి తో 1080 మంది కి ఉపాది లక్ష్యం తో 8 "కంప్రస్సడ్ బయో గ్యాస్" ప్లాంట్ లను నెలకొల్పా నున్నారనీ తెలియ చేశారు. ఇందులో భాగంగా తూర్పు గోదావరీ జిల్లా లో కొవ్వూరు మండలం కాపవరం, దొమ్మేరు గ్రామంలో 36 ఎకరాల లో 43 మెట్రిక్ టన్నులు ఉత్పత్తి లక్ష్యం తో రూ.256 కోట్ల పెట్టుబడి తో 270 మంది కి ఉపాధి నిచ్చేలా రెండు బయో ప్లాంట్ యూనిట్స్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. నేడు కాపవరం యూనిట్ పనుల శంఖుస్థాపన చేశారన్నారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు ఆరు నెలల్లో ఉత్పత్తి రావడం జరుగుతుందనీ ఈ సంధర్భంగా తెలియ చేశారు. బయో–ఎనర్జీ ప్లాంట్లు కంప్రెస్డ్ బయో–గ్యాస్‌తో పాటు సేంద్రీయ ఎరువులను ఉత్పత్తి చేస్తాయి. కాపవరం యూనిట్ ద్వారా సంవత్సరానికి 7000 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యంతో సుమారు 100 మందికి ఉపాధి అవకాశాలు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి బి. వేంకటేశ్వర రావు , సంక్షేమ శాఖ అధికారులు కే ఎస్ జ్యోతి, ఎమ్. సందీప్, రిలయన్స్ బయో ఎనర్జీ లిమిటెడ్ ప్రతినిధులు జి. కృష్ణ కుమార్, ఎమ్. సుధీర్, ఆర్.. మంజ్రేకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శారీరక మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదం

– హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు పేరం రవీంద్రనాథ్

దేవరపల్లి, మేజర్ న్యూస్ :క్రీడలు శారీరక మానసిక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగపడతాయని సాప్ మాజీ డైరెక్టర్ రామన్నపాలెం హైస్కూల్ ప్రదానోపాధ్యాయులు పేరం రవీంద్రనాథ్ అన్నారు. దేవరపల్లి భాష్యం స్కూల్ లో నిర్వహించిన భాష్యం ఇంట్రా జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో నల్లజర్ల,జంగారెడ్డిగూడెం,చింతలపూడి,దేవరపల్లి భాష్యం స్కూల్స్ ప్రాథమిక తరగతుల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పేరం రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాల స్థాయి నుండి క్రీడ్రా పోటీలు నిర్వహించడం అభినందనీయమని, నిజాయితీ ,బృంద భావన,నాయకత్వ లక్షణాలు, వ్యూహాత్మక ప్రణాళిక క్రీడ్రాల ద్వారా అలవడతాయి అని అన్నారు. భాష్యం జోనల్ ఇంఛార్జ్ జి.యన్. సత్యనారాయణ మాట్లాడుతూ శారీరక మానసిక దృఢత్వానికి, పోటితత్వాన్ని అలవరచుకోడానికి,ఏకాగ్రత పెంచుకోవడానికి క్రీడలు దోహదపడతాయని అన్నారు. ఈ పోటీలలో విద్యార్థులకు పరుగు పందెం, త్రో బాల్,హర్డిల్స్ రిలే,జిగ్ జగ్ రిలే,లాంగ్ జంప్ వంటి 12 ఆటల పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి పేరయ్య నాయుడు,షేక్ షబానా,శ్రీ లక్ష్మి,రాధిక, రాణి,జబీన,వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

కాకరపర్రు హైస్కూల్ విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేసిన ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు

పెరవలి, మేజర్ న్యూస్ : పెరవలి మండలం కాకరపర్రు గ్రామం జెడ్పి హై స్కూల్ నందు 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉచ్చితంగా సరఫరా చేస్తున్న టాబ్లను ఫిబ్రవరి 14వ తేదీ బుధవారం నిడదవోలు నియోజకవర్గ ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి.వై.యస్. జగన్ మోహన్ రెడ్డి పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజెన్లుగా తీర్చిదిద్దేలా, డిజిటల్ విధానంలో పాఠ్య%శీ%శాలు మరింత సులభంగాఅర్థమయ్యేలా... మెరుగైన చదువులు దిశగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతిలోకి అడుగుపెట్టిన పిమ్మట ప్రతి విద్యార్థికి ఇకపై ప్రతి ఏటా బైజూస్ కంటెంట్ తో కూడిన ఉచిత ట్యాబ్ లు పంపిణి చేస్తూ , ఆఫ్ లైన్లో కూడా పనిచేసే విదంగా చర్యలు తీసుకుంటున్నారన్నారు. నిడదవోలు నియజవర్గంలో మొత్తం 1824 ట్యాబ్లుమంజూరయ్యాన్నారు.నిడదవోలు నియోజకవర్గం లో గత నాలుగున్నర సంవత్సర కాలంలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు, పాటశాలలో మౌలిక వసతులు మెరుగు పరచడానికి జగనన్న అమ్మఒడి, జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, పాఠశాలలో నాడు నేడు, వైయస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమాల ద్వారా నిడదవోలు నియోజకవర్గంలో సుమారు రూ. 272.76 కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు.విద్యార్థులు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి నిడదవోలు నియోజకవర్గం ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు కి అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీనివాస్ నాయుడు తో పాటు కాకరపర్రు గ్రామ సర్పంచ్ గుబ్బల ఆదిలక్ష్మి శ్రీనివాస్, ఎంపీపీ కార్పెర్ల సీతారాం ప్రసాద్ వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరమల్ల సత్యనారాయణ జేసియస్ మండల ఇంచార్జి రామడుగుల సూర్యనారాయణ, విద్యాకమిటీ చైర్మన్, గ్రామ నాయకులు చర్ల శ్రీరామచంద్రమూర్తి, కార్యకర్తలు, మండల విద్యాశాఖాధికారి, ఉపాధ్యాయులు, విద్యార్థి విద్యార్థినిలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ హామీని అమలు చేశాం

– సచివాలయాల ఏర్పాటుతో ప్రజలకు మెరుగైన సేవలు
– ఏజెన్సీలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నూతన భవన సముదాయం
– డ్వాక్రా సంఘాల సభలో ఎమ్మెల్యే ధనలక్ష్మి

వి.ఆర్.పురం, మేజర్ న్యూస్ : సంక్షేమ పథకాలు అమలుచేయడంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి, ఇచ్చిన మాటతప్పలేదని రంపచోడవరం,నియోజకవర్గ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి,స్పష్టంచేశారు.బుధవారం వరరామచంద్రాపురం మండల పర్యటనకు విచ్చేసిన ఎమ్మెల్యే ధనలక్ష్మి, రేఖపల్లిలో నిర్వహించిన వై.ఎస్.ఆర్, ఆసరా పొదుపు సంఘాల అధ్వర్యంలో భారీసభ నిర్వహించారు.ఎమ్మెల్యే ధనలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు రుణంవై.ఎస్. జగన్మోహన్ రెడ్డి, దశల వారీగా రుణమాఫీ చేసి పావలావడ్డీకే డ్వాక్రా మహిళలకు వై.ఎస్.ఆర్, ఆసరా ద్వారా రుణాలు అందించడం జరుగుతుందని,ఆమె అన్నారు. మండల వ్యాప్తంగా పొదుపు సంఘాల మహిళలకు వారి స్వయం ఉపాధి కొరకు, వివిధ వృత్తులు చేసుకొని ఆర్థిక అభివృద్ధి చెందాలని, సంకల్పంతో పలు పథకాలను అమలు చేశారని ఆమె గుర్తుచేశారు.గత ప్రభుత్వం చేయని అమ్మఒడి, ఆసరా, విద్యార్థులకు విద్యా దీవెన, విద్య వసతి, రైతులకు వారు పండించే పంటలను అమ్ముకునేందుకు, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేస్తుందని అన్నారు. ఇంకామండలంలో ఐదు కోట్ల 60 లక్షల రూపాయలతో నూతన సచివాలయాలు నిర్మాణం,రైతు భరోసా కేంద్రాలు,హెల్త్ సెంటర్ల, నూతన భవనాల నిర్మాణాలను చేపట్టిందన్నారు. అనేక అభివృద్ధి సంక్షేమం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి,ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి రాష్ట్రాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి సాధించారని స్పష్టంచేశారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చూడాలని,అభివృద్ధికి అడుగులువేయాలని,ఆమె కోరారు.ప్రజలందరి సమిష్టి కృషితో ముందుకెళ్లాలని ఆమె సూచించారు. ముందుగా రాజపేట, నూతన సచివాలయాన్ని,రేఖపల్లి లో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ వైద్య శాలను,రేఖపల్లిలోని నూతన సచివాలయాన్ని, రిబ్బన్ కత్తిరించి లాంఛనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలోవరరామచంద్రాపురం, తహశీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజల్, ఏటపాక సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. రామారావు, ఎం.పీ.డీ.వో. ఆర్ ఫణీంద్ర, వెలుగు ఏ.పీ.ఎం, జి. కిషోర్ బాబు. వై.సి.పి. పార్టీ మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు,జడ్పీ.టి.సి.వాళ్ళ రంగారెడ్డి,ఎం.పి.పి.కారం లక్ష్మి, రేఖపల్లి, సర్పంచ్ పూనెం సరోజిని, వై.సి.పి. పార్టీ జిల్లా సలహా మండలి అడ్వైజరి మెంబర్ ముత్యాల శ్రీనివాసరావు, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిషన్ సభ్యులు చిక్కాల బాలకృష్ణ(బాలు) సీనియర్ నాయకులు మామిడి రాజు, సీనియర్ నాయకులు మార్కెట్ కమిటీ సభ్యులు మాచర్ల గంగయ్య, వైస్.ఎం.పీ.పీ. ముత్యాల భవాని, రాజపేట సర్పంచ్ శారద,చిన్నమట్ట పల్లి,సర్పంచ్ పిట్టా రామారావు, వై.కా.పా యాదవ సంఘం మండల అధ్యక్షులు మోడెం నరేష్ కుమార్,సీనియర్ నాయకులు ముత్యాల గౌతం, మామిడి బాలాజీ, రెడ్డిమల్ల శ్రీనివాస్, కాపారపు ఉమామహేశ్వరరావు, మాజీ మండల కన్వీనర్ పోడియం గోపాల్ రావు,మాచర్ల వెంగళరావు,చీమల కాంతారావు, జయరాయ్, మోడెం రాజేష్, కూనవరం,చింతూరు, వై.కా.పా నాయకులు, పోలీస్ ఇబ్బంది, అధికారులు, వివిధశాఖల అధికారుల ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

పుల్వామా అమరవీరులకు ఆదిత్య డిగ్రీ విద్యార్థుల అశ్రునివాళి

కాకినాడ, మేజర్ న్యూస్ : స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పుల్వామా అమరవీరులకు ఘన నివాళులు అర్పించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.పుల్వామాలో భారత సిఆర్పిఎఫ్ జవాన్లపై 2019 ఫిబ్రవరి 14 తేదీన ఉగ్రవాదుల దాడి జరిగింది. ఉగ్రవాదముష్కరుల దాడిలో వీరమరణం పొందిన జవాన్ల ఆత్మకు శాంతి కలగాలని ఆదిత్య డిగ్రీ కళాశాలలో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ మానవత్వాన్ని మరిచి జరిగిన ఇలాంటి దాడులు మంచివి కాదని, ఈరోజు దుర్దినమని అన్నారు. ఫిబ్రవరి 14న బ్లాక్ డేగా ప్రకటించారని, ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదని అన్నారు. జవాన్ల పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని అన్నారు. అనంతరం క్యాండిల్స్

బిజెపి పార్టీ పిఠాపురం శాసనసభ్యునిగా అవకాశం కల్పించాలి

– బిజెపి పార్టీ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పడాల శ్రీను

గొల్లప్రోలు, మేజర్ న్యూస్ : విజయవాడలో జాతీయ కిసాన్ మోర్చా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి పార్టీ అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరిని బిజెపి పార్టీ కాకినాడ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు పడాల శ్రీను మర్యాదపూర్వకంగా కలిసి జనసేన టిడిపి బిజెపి రాజకీయపొత్తులో రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో భాగస్వామ్య పార్టీల తరఫున పిఠాపురం శాసనసభ స్థానం బిజెపి పార్టీ తరఫున ఆయనకు కేటాయించాలని కమలం పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరికి వినతి పత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట తంగేళ్ళ బాబురావు, చిటా మధు, సీరం సత్తిబాబు, బిజెపి పార్టీ గొల్లప్రోలు పట్టణ మాజీ అధ్యక్షులు సత్యనారాయణ, ఇతరులు పాల్గొన్నారు.

16న జరిగే బందును విజయవంతం చేయండి

గోపాలపురం, మేజర్ న్యూస్ : ఈ నెల 16 జరిగే అఖిల భారత గ్రామీణ బంద్, కార్మిక సంఘాల సమ్మెను విజయవంతం చేయాలని రైతు కూలీ సంఘం(ఆంధ్ర ప్రదేశ్), ఏజెన్సీ గిరిజన సంఘం పిలుపునిచ్చింది. ఈ మేరకు గోపాలపురం మండలంలోని దొండపూడి సెంటర్లో బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) ప్రచురించిన కరపత్రాలను విరివిగా పంపిణీ చేశారు. రైతులు పండిరచే అన్ని రకాల పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించేలా ఒక చట్టాన్ని తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి ఇచ్చిన అన్ని రకాల హామీలను అమలు చేయాలని అన్నారు. వీటితో పాటు మరికొన్ని సమస్యలపై ఫిబ్రవరి 16న దేశంలోని రైతు కూలీ సంఘాలు, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా జరిగే బందును విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా నాయకులు సవలం రాంబాబు , రైతు కూలీ సంఘం (ఆంధ్ర ప్రదేశ్) జిల్లా ఉపాధ్యక్షులు ముప్పిడి రాజారత్నం తదితరులు పాల్గొన్నారు.

ఫిబ్రవరి 16 ట్రాన్స్‌పోర్ట్ సమ్మెను జయప్రదం చేయండి

– జిల్లా సదస్సులో ట్రాన్స్‌పోర్ట్ జాతీయ నాయకులు ఆర్.లక్ష్మయ్య పిలుపు

– భారతీయ న్యాయ సంహితలో హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్

కాకినాడ, మేజర్ న్యూస్ : ది కాకినాడ మినీ గూడ్స్ లారీ అండ్ వేన్ ఓనర్స్ అసోసియేషన్ భవన నందు సిఐటియు కాకినాడ నగర అధ్యక్షులు పలివెల వీరబాబు ఆహ్వానం మేరకు సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి అధ్యక్షతన ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి ఆర్.లక్ష్మయ్య హాజరై మాట్లాడుతూ ప్రతీ డ్రైవరు వాహనం కదిలించేటప్పుడు తమ ఇష్ట దైవాన్ని ప్రార్థించి సురక్షితంగా ఇంటికి చేరాలని కోరుకునే మొదటి వ్యక్తి వాహన డ్రైవర్లేనని తెలిపారు. దేశవ్యాప్తంగా జరిగే మొత్తం ప్రమాదాల్లో రెండు శాతంగా ఉన్న జాతీయ రహదారుల్లోనే 67 శాతం ప్రమాదాలు జరుగుతున్నప్పుడు, కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల విస్తరణ యుద్ధ ప్రాతిపదికన నిర్మించాల్సిందిపోయి ప్రమాదాలకు డ్రైవర్లను బాధ్యులను చేయడం అన్యాయం అన్నారు. ఏ జాతీయ రహదారిపై ఎక్కడా కూడా డ్రైవర్లకు విశ్రాంతి సదుపాయం ఏర్పాటు చేయకుండా ప్రమాదాలను నివారించడం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. నేషనల్ పర్మిట్లు కలిగి రాష్ట్రాలు దాటివెళ్లే రవాణా వాహనాలకు ఇద్దరు డ్రైవర్లు ఉండాలనే నిబంధనను కేంద్ర ప్రభుత్వం తొలగించి ప్రమాదాలు పెరగడానికి కారణమవుతుందని విమర్శించారు. ప్రతీ 100 కిలోమీటర్లకు 28 యూటర్న్స్ జాతీయ రహదారులపై ప్రభుత్వమే ఏర్పాట్లు చేసి అచ్చెన్నాయుడుకి జరిగిన లాంటి ప్రమాదాలు పెరగడానికి కారమవుతుందని, దేశంలో అతిపెద్ద ప్రమాదమైన జబ్బార్ ట్రావెల్స్ ఘటనలో కారణాలను విశ్లేషిస్తూ ఐపీఎస్ అధికారి ఇచ్చిన నివేదికలో తీసుకోవాల్సిన చర్యలు ఇప్పటివరకు తీసుకోకుంటే ప్రమాదాల నివారణ ఎలా సాధ్యమని ఎదురు ప్రశ్నించారు. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇంత దారుణంగా జరిమానాలు విధించటంలేదని, వ్యక్తి ఆదాయాన్ని బట్టి జరిమానాలు విధించే శాస్త్రీయ పద్ధతులు పాటించకుండా బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా వ్యవహరిస్తుందన్నారు. కేంద్రం తీసుకొచ్చిన న్యాయ సంహిత హిట్ & రన్ చట్టాన్ని పార్లమెంటులో వెనక్కి తీసుకోకుండా, ఆగిపోయిందని ప్రచారం చేసే మేధావులు డ్రైవర్లను తడిగుడ్డతో గొంతుకొస్తున్న విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని సూచించారు. మోడీ ప్రభుత్వం 2014 అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్ సేఫ్టీ బిల్లులో సెక్షన్ 93లో భారతదేశంలో ఇప్పటివరకులేని కొత్త విధానాన్ని అగ్రిగేటర్‌ను పరిచయం చేసి ఒకటి, రెండు వాహనాలు నడిపే యజమానులు స్థానంలో కార్పొరేట్ మధ్యవర్తులు ఓలా, ఉబర్ సంస్థల చేతికి మొత్తం రవాణా రంగాన్ని అప్పగించే పని చేయడానికే ఇలాంటి ప్రజావ్యతిరేక చట్టాలను తీసుకువచ్చి వాహనాలు నడపడం కష్టతరం చేసే కుట్రను వాహన యజమానులు గుర్తుపెట్టుకోవాలన్నారు.

రవాణా కార్మికులకు తక్షణం సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేసి ఆదుకోవాలని, పెట్రోల్, డీజిల్ జిఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని, పార్లమెంటులో హిట్ అండ్ రన్ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంపై ఒత్తిడి చేసేందుకు ఫిబ్రవరి 16 దేశవ్యాప్తంగా జరిగే ట్రాన్స్ పోర్ట్ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ది కాకినాడ మినీ గూడ్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు బొగ్గు సత్యనారాయణ, కాకినాడ ఆటో యూనియన్ నాయకులు తాతపూడి మూర్తి, అమరావతి మినీ గూడ్స్ వ్యాన్ యూనియన్ నాయకులు వై.నాగరాజు, గూడ్స్ ఆటో యూనియన్ నాయకులు గుండుబోగుల శ్రీను, పెండెం సత్యనారాయణ, రెడ్డిపల్లి రమేష్, ఎలుగుబంటి లక్ష్మీనారాయణ, తులసి ప్రసాద్, సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, టిరాజా,మేడిశెట్టి వెంకటరమణ పాల్గొన్నారు.

ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలను తనిఖీ చేసిన డిఐఈఓ

రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ : రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం జరుగుతున్న జనరల్, వోకేషనల్ ప్రాక్టికల్ పరీక్షలను అల్లూరి జిల్లా డి ఐ ఈ ఓ కె.అప్పల రాము ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాక్టికల్ జరుగుతున్న తీరు, గదులలో అమర్చిన సీసీ కెమెరాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రిన్సిపాల్ శిరీష, సిబ్బంది ఉన్నారు.

కలెక్టరేట్‌లో మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103వ జయంతి వేడుకలు

– నివాళులు అర్పించిన కలెక్టర్, ఇతర అధికారులు

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా పనిచేసిన మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 103 వ జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించుకోవడం జరిగిందనీ జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు. స్థానిక కలక్టరేట్‌లో బుధవారం ఉదయం మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఆంధ్రపదేశ్ రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా దామోదరం సంజీవయ్య సేవలు అందించిన సేవలు సదా ఆచరణీయం అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వము ఆదేశాల మేరకు దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలను పురస్కరించుకుని నివాళులు అర్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్. సందీప్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కే ఎస్. జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

రైతన్నలు, కార్మికులు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 16న జరిగే గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెకు ప్రజల సహకరించండి

– కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరణ.....

పిఠాపురం, మేజర్ న్యూస్ : సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఫిబ్రవరి 16వ తేదీన గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ పిలుపులో భాగంగా పిఠాపురంలో ఆర్.ఆర్ పార్కులో రైతు, వ్యవసాయ, కార్మిక సంఘాలు సాకరామకృష్ణ ఆధ్వర్యంలో పోస్టల్ ఆవిష్కరణ జరిగింది. ఈ పోస్టల్ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం అన్ని పంటలకు సీ2 ప్లస్ 50% ప్రకారం రైతులకు మద్దతు ధర చట్టం చేయాలని, రైతుల రుణమాఫీ చేయాలని, కేరళ తరహా లో రుణ ఉపశమన చట్టం చేయాలని, నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతన 26 వేల రూపాయలు మంజూరు చేయాలని, ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు కేటాయించి, 200 రోజులు పని దినాలు పెంచి, కనీస వేతనం 600 రూపాయలు మంజూరు చేయాలని, ఆహార భద్రత చట్టాన్ని పటిష్ట పరచాలని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని, తదితర డిమాండ్ల సాధనకై ఫిబ్రవరి 16వ తేదీన గ్రామీణ బంద్ పారిశ్రామిక సమ్మె జరుగుతుందని, ఈ బంద్ కు ప్రజలు స్వచ్ఛందంగా సహకరించాలని, రైతులు కార్మికుల కొరకు జరిగే ఈ బంద్ సమ్మె లో భాగస్వాములు అవ్వాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. కార్పొరేట్ కంపెనీల లాభాలకు ఆటంకంగా ఉన్న కార్మిక చట్టాన్ని రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చిందని, రైతాంగ ఉద్యమానికి తలవంచి వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసిన మరొక రూపంలో వాటిని అమలు పరచాలని చూస్తుందని, విద్యుత్ చట్ట సవరణ బిల్లు పార్లమెంటు ముందు పెట్టిందని, కార్పొరేట్ కంపెనీలు రాయితీలు ఇచ్చిన ప్రభుత్వం సామాన్య ప్రజలు నిత్యవసర వస్తువుల ధరల అన్నింటిపై జిఎస్టి పేరుతో పన్నులు భారం మోపుతుందని, కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేక విధానాలకు నిరసనగా బందు జరుగుతుందని, ఈ బందులో ప్రజలు భాగస్వాములు అవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నియోజకవర్గ కార్యదర్శి కే. అప్పలరాజు రైతు సంఘం రైతు సంఘం నాయకులు వాసంశెట్టి శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు తుత్తర త్రిమూర్తులు, కార్మిక సంఘాల నాయకులు వాసంశెట్టి లక్ష్మణ్ గుబ్బల లోవరాజు పెంకె శ్రీను జి చక్రధర్, తదితరులు పాల్గొన్నారు

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం విగ్రహ ప్రతిష్టలో రాట కార్యక్రమంలో మంత్రి డాక్టర్ తానేటి వనిత

దేవరపల్లి, మేజర్ న్యూస్ : యర్నగూడెంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం విగ్రహ ప్రతిష్ట లో భాగంగా రాట పాతుట కార్యక్రమానికి రాష్ట్ర హోం మరియు విప్తతుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ నిర్వాహకులు మంత్రి వనితకు ఘన స్వాగతం పలికారు. బుధవారం ఉదయం యర్నగూడెంలో స్వామి వారి ఆలయం వద్ద రాట పాతుట కార్యక్రమంలో పాల్గొని . ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణలతో మారుమ్రో గింది. వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షాలు ప్రజలం దరిపై ఉండాలని హోంమంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాను పాలుపంచుకోవడం తమ పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు.. మార్చి 25న వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

సామాజిక బాధ్యత కలిగి సేవ చేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుంది

– హెూప్ తీలాజికల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్ గ్రహీత గుదే శ్యామల దేవి

దేవరపల్లి, మేజర్ న్యూస్ : సమాజం పట్ల సామాజిక బాధ్యత కలిగి సేవ చేసే వారికి ఎప్పుడూ గుర్తింపు ఉంటుందని హెూప్ తీలాజికల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ డాక్టరేట్ గ్రహీత గుదే శ్యామల దేవి అన్నారు. కృష్ణంపాలెం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మెమోరియల్ ట్రస్టు వృద్ధాశ్రమం నిర్వహకురాలు శ్యామలాదేవికి ఆమె చేస్తున్న సేవలను గుర్తించి హెూప్ తీలాజికల్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ వారు హైదరాబాదులో జరిగిన ఒక కార్యక్రమంలో ఈనెల తొమ్మిదవ తేదీన డాక్టరేట్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పలువురు ఆమెను అభినందించారు.

వేసవిలో గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా ప్రణాళిక

– డిఎల్‌పిఓ ఎం.బాలామణి

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : జిల్లా పంచాయతీ అధికారి భారతి సౌజన్య సూచనల మేరకు పెద్దాపురం డివిజన్ పరిధిలోని 213 పంచాయతీలలో రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని, త్రాగునీటి సరఫరాకు తగిన ప్రణాళికలతో ముందుకు వెళ్ళాలని, పెద్దాపురం డిఎల్‌పిఓ ఎం.బాలామణి, పంచాయతీ కార్యదర్శులు, విస్తరణాధికారులను ఆమె ఆదేశించారు. దీనిలో భాగంగా డివజన్ పరిధిలోని శంఖవరం, కిర్లంపూడి, తుని మండలంలోని ఎస్.అన్నవరం గ్రామాలలో ఆమె పర్యటించి, ఇంటి పన్నుల వసూళ్ళపై మరియు 15వ ఆర్థిక సంఘం నిధులు, నవరత్నాలలో పేదలందరికి ఇళ్ళు రిజిస్ట్రేషన్ ప్రక్రియను, ఓవర్ హెడ్ ట్యాంక్ క్లీనింగ్ వర్క్‌లను ఆమె పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పారిశుద్యం విషయంలో పంచాయతీలలో తీసుకోవాల్సిన చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, ప్రతీ 15 రోజులకొకసారి వాటర్ ట్యాంక్‌లను శుభ్రపరచాలని, పరిసరాలను, సరఫరా చేస్తున్న మంచినీరును క్లోరినేషన్ చేయాలని, పైప్‌లైన్ మొదలు, మధ్య, చివరి స్థాయిలో ఉన్న కుళాయిల వద్ద కూడా నీటిలో క్లోరినేషన్ శాతం పరిక్షించాలని, పంచాయతీ సెక్రటరీలను, ఇఓ & పిఆర్‌డిలను ఆమె ఆదేశించారు. పైపులైన్ లీకులు బాగు చేయాలని, ఏ విధమైన అలసత్వం వహించినా, లేదా ప్రజలనుంచి ఎటువంటి ఫిర్యాదులు అందినా సంబంధిత కార్యదర్శులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు.

దుంప తోటలను పరిశీలించిన శాస్త్రవేత్తల బృందం

పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం మండలంలో కట్టమూరు, ఆర్.బి.పట్నం గ్రామాలలో సిటిసిఆర్ఐ, కేరళ డైరెక్టర్ డా.జి.బైజు, ఆర్.సి. సిటిసిఆర్ఐ భువనేశ్వర్ శాస్త్రవేత్త డా.ఎం.నెడు ంబెజియన్, డా.జి.జగన్నాధం, కొవ్వూరు ఉద్యాన పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.జి.రామానందం, దుంప తోటలను పరిశీలించి, సాగులో ఉన్న చిలగడ దుంప, కర్రపెండలం, రకాలు, పంటలో చేపడుతున్న పరిశోధనలు పరిశీలించడం జరిగింది. ఎర్ర నల్లి నివారణ, పిండి నల్లి, మొజాయిక్ తెగులు, గురించి రైతులతో చర్చించి పలు సూచనలు, సలహాలు అందజేశారు. అధిక దిగుబడి ఇచ్చే రకాలను సిఫార్సు చేసిన పద్ధతిలో సాగు చేసి మేలైన దిగుబడులను తద్వారా మంచి ఆదాయం పొందడానికి రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు ఎటువంటి రకాలు కావాలి అని రైతులతో చర్చించడం జరిగింది. తెగుళ్ళను, పురుగులను తట్టుకుని, అధిక దిగుబడి వచ్చే రకాలను అందుబాటులో తెవలసినదిగా రైతులు శాస్త్రవేత్తలను కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన పరిశోధన స్థానం శాస్త్రవేత్త డా.ఎం.జానకి, ఉద్యాన అధికారి ఎన్.సుజాత, విహెచ్ఏలు చిలకమ్మ, విజయదుర్గ, ఎం.సత్తిబాబు, జ్యోతి, మల్లిక, పి.దివ్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ పట్ల అవగాహన పెంచుకోవాలి

– ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ సూచన – కాకినాడలో ఇన్‌స్పైర్ అవార్డుల కార్యక్రమం

– పాల్గొన్న కౌడా చైర్ పర్సన్ రాగిరెడ్డి, కమిషనర్ జే.వెంకటరావు, ఇతర అధికారులు

కాకినాడ, మేజర్ న్యూస్ : ప్రతి విద్యార్థి శాస్త్రీయ పరిశోధనలపై అవగాహన పెంచుకోవాలని ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ సూచించారు. స్థానిక సాలిపేట బాలికోన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన జిల్లాస్థాయి ఇన్‌స్పైర్ అవార్డ్స్ 2022– 23 కార్యక్రమం వేడుకగా సాగింది. కాకినాడ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కౌడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇన్‌స్పైర్ అవార్డ్స్‌కు సుమారు 5,440 నామినేషన్లు రాగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి 279, కాకినాడ జిల్లా నుంచి 132 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన ప్రాజెక్టులకు డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ద్వారా రూ.పదివేలు చొప్పున ప్రోత్సాహకాన్ని అందిస్తారు. జిల్లాస్థాయిలో ఎంపికైన ప్రాజెక్టుల నుంచి సుమారు 13 మందిని ఎంపిక చేసి రాష్ట్రస్థాయికి పంపనున్నారు. ఇన్‌స్పైర్ అవార్డ్స్ కార్యక్రమాన్ని ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

కౌడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లోని అంతర్గతంగా ఉన్న ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు ఇటువంటి సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతగానో దోహదపడతాయన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు మాట్లాడుతూ సరికొత్త ఆవిష్కరణలతో విద్యార్థులు మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

రాష్ట్రస్థాయికి ఎంపిక కోసం నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ప్రతినిధి బెనర్జీ విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, ఎంఈఓ ఎల్.గణేష్‌బాబు, జిల్లా సైన్స్ అధికారి ఎం.ఎస్ వినీల్, వివిధ యాజమాన్యాలలోని విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా కళ్యాణ మహోత్సవాలు

– ముగిసిన పగల్పత్తు ఉత్సవాలు – మొదలైన రాపత్తు ఉత్సవాలు

కాకినాడ, మేజర్ న్యూస్ : రెండు తెలుగు రాష్ట్రాలకు ప్రముఖ వైష్ణవ క్షేత్రంగా విరాజిల్లుతున్న కాకినాడ జిల్లా పెదపూడి మండలం పుట్టకొండ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వయంభుగా వెలిశారు. స్వామివారికి ప్రతి సంవత్సరం భీష్మ ఏకాదశికి వార్షిక కల్యాణం నిర్వహించడం సాంప్రదాయం. ఇందులో భాగంగా ఈ నెల 10వ తేదీ నుంచి పగల్పత్తు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలు బుధవారం ఉదయంతో ముగిసాయి. సాయంత్రం నుంచి రాపత్తు ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. 18వ తేదీతో రాపత్తు ఉత్సవాలు ముగుస్తాయి. అదే రోజు నమ్మాళ్వార్ల వైభవత్సవం ప్రారంభమవుతాయి. 19వ తేదీ రాత్రి కల్యాణ మహోత్సవ అంకురార్పణ జరుగుతుంది. 20వ తేదీ భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రభాత సేవ, నిత్యహెూమం, బలిహరణం అనంతరం మధ్యాహ్నం మూడు గంటలకు లక్ష మంది పైగా భక్తులతో స్వామివారి రథోత్సవం జరుగుతుంది. గరుడసేవ, పుష్పవాహన సేవ అనంతరం అర్ధరాత్రి 12 గంటలకు సముద్ర మహర్షి సంవాదన నిర్వహిస్తారు. 21వ తేదీ తెల్లవారుజామున నాలుగు గంటలకు స్వామివారి కళ్యాణం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి చీమలకొండ వెంకటరమణమూర్తి, వంశపారంపర్య ధర్మకర్త పి.ఏ. అనంతచార్యులు, అర్చకస్వామి గోపాలచార్యులు, తహలీస్వామి గోపాలకృష్ణ తెలిపారు. స్వామివారి ఉత్సవాలు తిలకించేందుకు ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివస్తున్నారు. దేశ విదేశాలలో ఉన్న స్వామివారి వంశపారంపర్య ధర్మకర్తలకు సంబంధించిన రామానుజ కూటం తరలివచ్చింది. 50 మంది పైగా ఆచార్యుల బృందం ఇక్కడే మకాం వేసింది. స్వామివారి రథోత్సవం, కళ్యాణం ప్రతి హిందువు చూసి తీరాలని తరలివస్తారు. అందుకు తగిన ఏర్పాట్లు చేసినట్లు ఈవో వెల్లడించారు. స్థానిక ఎమ్మెల్యే డా. సూర్యనారాయణ రెడ్డి, ఎంపీ మార్గాని భరత్ లకు ఆహ్వానాలు అందచేశారు.

రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

– పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీల అభిప్రాయం తీసుకోవటం జరుగుతుంది

– కలెక్టర్ మాధవీలత

రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ : జిల్లా వ్యాప్తంగా వున్న పోలింగ్ కేంద్రాల నేపథ్యంలో రాజకీయ పార్టీల నుంచి వొచ్చే ఆక్షేపణలను పరిగణన లోకి తీసుకుని ఆమేరకు ప్రతిపాదనలను పంపడం జరుగుతుందనీ కలెక్టర్ , జిల్లా ఎన్నికల అధికారి కె మాధవీలత తెలియ చేశారు. బుధవారం ఉదయంస్థానిక కలెక్టర్ ఛాంబర్ రాజకీయ పార్టీలతో జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, జిల్లాలో జనవరి 22 తదుపరి చేపట్టిన ఓటర్ల నమోదు, మార్పులు చేర్పులు, తొలగింపు తదితర అంశాల పై వివరాలూ తెలియ చెయ్యడం జరిగిందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు పోలింగ్ కేంద్రాల విషయంలో సహేతుకమైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందులో భాగంగా రాజకీయ పార్టీల అభిప్రాయం తీసుకోవటం జరుగుతుందనీ అన్నారు. ముఖ్యంగా మూడు అంశాలను పరిగణనలోకి తీసుకోవడం జరుగుతోందని, పోలింగ్ కేంద్రాల మార్పు, పేర్లు మార్పు, 1500 వందలు పై బడి ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను. ఏ , బి లాగా విభజన ప్రక్రియను చేపట్టడం జరుగుతుందనీ అన్నారు. జిల్లాలో 1569 పోలింగ్ కేంద్రాలను గుర్తించడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ కోసం సంభందిత నియోజక వర్గ ఈ ఆర్ వో లకి ప్రతిపాదనలు ఇవ్వవచ్చు నని పేర్కొన్నారు. ఆమేరకు ఆయా రాజకీయ పార్టీల ద్వారా వొచ్చే ప్రతిపాదనలు, అదే విధంగా జిల్లా, నియోజక వర్గ ఎన్నికల అధికార యంత్రాంగం ప్రతిపాదన చేసిన వాటినీ రాజకీయ పార్టీల అభిప్రాయం తీసుకోవటం ద్వారా ప్రతిపాదన పంపుతామని చెప్పారు. ఎన్నికలు నోటిఫికేషన్ ఇచ్చే వరకూ మాత్రమే ఫారం 7 స్వీకరించడం జరుగు తుందన్నారు.

– వర్చువల్ లో ఎన్నికల శిక్షణ ..కేంద్ర ఎన్నికల కమిషన్ జిల్లా ఎన్నికల అధికారులకు వర్చువల్ ద్